


తెలంగాణ పోలీసు శాఖకు
అరుదైన గౌరవం
హోం డిపార్టుమెంటుకు మొత్తం
15 రాష్ట్రపతి పతకాలు






పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు
80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
బిజిగిరి శ్రీనివాస్, ఎడిటర్-నినాదం



ninadamnews.com

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, ఆగస్టు 15, 2026 | సంపుటి - 22 | సంచిక 318 | వెల - 7 | పేజీలు - 12 - 8

Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam





ninadamnews.com

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, ఆగస్టు 15, 2026 | సంపుటి - 22 | సంచిక 318 | వెల - 7 | పేజీలు - 12 - 8

Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ సచివాలయం త్రివర్ణ శోభను సంతరించుకుంది. జాతీయ జెండా రంగులతో వెలిగిన సచివాలయం శుక్రవారం రాత్రివేళ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# డిసెంబర్‌లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

## ఇన్వెస్ట్ తెలంగాణ థీమ్‌తో సమ్మిట్‌కు ప్లాన్

- క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు భూకేటాయింపులు
- ఘనంగా నేటి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం
- క్యూర్ పరిధిలో ఆటోలను ఇవిలుగా మార్చేందుకు పథకం
- స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి ఐటిఐలు, పాలిటెక్నిక్‌లు
- ఏడు రకాల సన్నాల సాగుకు ప్రోత్సాహం..ప్రచారం
- మక్తల్`నారాయణపేట`కొడంగల్ ఎత్తిపోతలకు రూ. 2,100 కోట్ల అంచనా
- తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలకు ఆమోదం
- మీడియాకు వివరాలను వెల్లడించిన మంత్రి పొంగులేటి, అడ్లూరి

*రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0' నిర్వహణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాబోయే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఈ ప్రతిష్టాత్మక సమ్మిట్‌ను గతేడాది కంటే మరింత ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈసారి ప్రత్యేకంగా 'ఇన్వెస్ట్ తెలంగాణ' అనే థీమ్‌తో ఈ సమ్మిట్‌ను ప్లాన్ చేస్తున్నారు.*

**హైదరాబాద్,ఆగస్టు14(నినాదం):**

తెలంగాణలో ఇప్పటివరకు స్టార్టప్‌లు సాధించిన విజయాలు, సాధించిన పురోగతిని ప్రపంచానికి చాటిచెప్పేలా సమ్మిట్ ప్రాంగణంలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం తీర్మానించింది. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావే శం గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ముగిసింది. ఈ కేబినెట్ భేటీలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. వివరాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరోమంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలసి మీడియాకు వివరించారు.

▸▸తరువాయి 6లో..



# చదువుతోనే ఆత్మగౌరవం, గుర్తింపు

- విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన
- నర్సరీ నుంచి బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు అన్ని సదుపాయాలు
- కులరహితంగా అందరికీ ఒకే విద్యకోసం కృషి
- గత ప్రభుత్వం కుల విద్యల పేరుతో విద్యకు దూరం చేసింది
- పూలే దంపతుల విగ్రహావిష్కరణ సభలో సిఎం రేవంత్



▸▸వివరాలు 6లో..

# ఇకనుంచి స్మార్ట్ రేషన్ కార్డులు

- ట్యాంపరింగ్‌కు అవకాశం లేకుండా ఏర్పాటు
- నేడు సంగారెడ్డిలో సిఎం చేతుల మీదుగా విడుదల

*ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత స్మార్ట్‌గా మారు తోంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత రేషన్ కార్డులను పంపిణీ చేస్తామంటూ ఊరిస్తూ వచ్చారు. సంగారెడ్డిలో శనివారం పంద్రాగస్ట్ పురస్కరించుకుని సిఎం రేవంత్ రెడ్డి స్మార్ట్ కార్డును పంపిణీ చేయనున్నారు. అదేరోజు రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కార్డులు అందచేయనున్నారు.*




**సంగారెడ్డి,ఆగస్టు14(నినాదం):**

సంగారెడ్డిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నారు. స్థాని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి దగ్గరుండి ఏర్పాట్లు పరిశీలించారు. 12 ఏళ్లకు పైగా జిరాక్స్ కాగితాలే లబ్దిదారులకు రేషన్ కార్డులుగా ఉపయోగపడుతూ వచ్చాయి. జిరాక్స్ కాగితాలు చినిగిపోతూ ఇబ్బంది పడుతున్న లబ్దిదారులు రేషన్‌కార్డులు ఎప్పుడెప్పుడాని ఎదురుచూస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం పంద్రాగస్టు రోజు నుంచి సరి కొత్త హంగులతో పీవీసీ స్మార్ట్ రేషన్ కార్డులను అందించడానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ముద్రణ పూర్తి చేసు కున్న స్మార్ట్ రేషన్ కార్డులు సిద్ధంగా ఉంచారు.

▸▸తరువాయి 6లో..

## సిఎం రేవంత్ రెడ్డి

# భూ కుంభకోణం

### సోదరుడి కంపెనీకి ఐదెకరాలు కేటాయింపు

### లోకాయుక్తలో బిఆర్ఎస్ నేతల ఫిర్యాదు

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ భూ కుంభకోణం పై బీఆరఎస్ ప్రజాప్రతినిధులు లోకాయుక్తకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. బీఆరఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎమ్మెల్యే ముఠాగోపాల్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, ఎమ్మెల్సీ కోటి రెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్ కృష్ణక్, లీగల్ సెల్ అడ్వకేట్ లలిత రెడ్డి, విశ్వేశ్వర్, కళ్యాణ్ తదితరులు లోకాయుక్త జస్టిస్ ఏ.రాజశేఖర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.**

**హైదరాబాద్,ఆగస్టు14(నినాదం):**

సీఎం తమ్ముడు కొండల్ రెడ్డి 'టెస్సెరాక్ట' కంపెనీకి నిబంధనలకు విరుద్ధంగా రూ. 200 కోట్ల విలువైన భూములను కేటాయించారని ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో 5 ఎకరాల ప్రజా భూమిని కేవలం రూ. 7 కోట్లకు దారాదత్తం చేశారని విమర్శించారు. ఏరోస్పేస్ కంపెనీ అని చెప్పుకుంటున్న టెస్సెరాక్ట్ చెల్లించిన మూలధనం కేవలం రూ. లక్ష మాత్రమేనని, టెస్సెరాక్ట్ కంపెనీ అధికారిక బోర్డు నివేదిక ప్రకారం కంపెనీలో ఉద్యోగుల సంఖ్య 'సున్నా' అని తేలిందని దాసోజు శ్రావణ్ ఆరోపించారు. నివాస ఎ౨`లాట్ అడ్రస్‌తో నడుస్తున్న కంపెనీకి రూ. 200 కోట్ల విలువైన డిఫెన్స్ భూములు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీయడంతో రాత్రికి రాత్రే వెబ్‌సైట్‌లో వివరాలను మార్చేశారని తెలిపారు. సీఎం సోదరుడు కొండల్ రెడ్డి చైర్మన్‌గా, సీఎం మేనల్లుడు నయన్ రెడ్డి సీఈవోగా ఉన్నారని లోకాయుక్తకు ఆధారాలు సమర్పించామ ని వెల్లడించారు.

▸▸తరువాయి 6లో..

## నేరాల స్వరూపం

# మారుతోంది

- సైబర్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో అవేర్‌నెస్
- రిటైర్డ్ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్‌కు అవగాహన
- డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడి

**హైదరాబాద్,ఆగస్టు14(నినాదం):**

నేరాల స్వరూపం ఎప్పటికప్పుడు మారుతోందని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. సైబర్ నేరాల బారినపడుతున్న వారిలో రిటైర్డ్ ఉద్యోగులే ఎక్కువగా ఉంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సురక్ష కా తిరంగా సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమంలో డీజీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సురక్ష కా తిరంగా కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్‌ను భాగస్వామ్యం చేస్తూ అవగాహన కల్పిస్తున్నామని డీజీపీ తెలిపారు.

▸▸తరువాయి 6లో..




# దేశ విభజనతో ఎన్నో జీవితాలు చిన్నాభిన్నం

### పార్టిషన్ హారర్స్ రిమెంబరెన్స్ డే'పై మోడీ



**న్యూఢిల్లీ,ఆగస్టు14(నినాదం):**

దేశ విభజన ఎన్నో జీవితాలను చిన్నాభిన్నం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఆ విభజన కారణంగా నష్టపోయిన బాధితుల ధైర్యాన్ని ప్రధాని కొనియాడారు. ప్రతి ఏటా స్వాతంత్య దినోత్సవానికి ముందు రోజున భారత ప్రభుత్వం 'పార్టిషన్ హారర్స్ రిమెంబరెన్స్ డే'ను నిర్వహిస్తోంది. దేశ విభజన, సామూహిక వలసల అనంతరం జరిగిన

▸▸తరువాయి 6లో..

# స్మార్ట్ రేషన్ కార్డులపై మోడీ ఫోటో పెట్టాలి

- అన్ని సరుకులను ప్రజలకు ఇవ్వాలి
- బిజెపి ఎంపి రఘునందన్ రావు డిమాండ్

**న్యూఢిల్లీ,ఆగస్టు14(నినాదం):**

తెలంగాణ ప్రభుత్వం జారీ చేసే స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోదీ ఫొటో లేకపోవడంపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఫొటో కచ్చితంగా పెట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. కేంద్రం తన వాటా కింద ఇచ్చే బియ్యానికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడం లేదని రఘునందన్ రావు ఆక్షేపించారు.



▸▸వివరాలు 6లో..



## గోదావరి పుష్కర పనుల్లో

# అలసత్వం తగదు

- సెప్టెంబర్ మొదటివారంలో పనులు మొదలు కావాల్సిందే
- ఆగస్టు చివరి నాటికి టెండర్ పక్రియ పూర్తి చేయాల్సిందే
- నాణ్యతలో రాజీ పడొద్దు... ఏర్పాట్లలో శాఖల మధ్య సమన్వయం తప్పనిసరి
- గోదావరి పుష్కరాల కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో శ్రీధర్ బాబు ఆదేశాలు

▸▸వివరాలు 6లో..

## జనగణన 2027పై కేంద్ర హోంశాఖ కీలక

# నోటిఫికేషన్

### 40 ప్రశ్నలతో కూడిన జాబితాను నోటిపై చేసిన కేంద్రం



**న్యూఢిల్లీ,ఆగస్టు14(నినాదం):**

దేశవ్యాప్తంగా చేపట్టనున్న 'జనగణన`2027'పై కేంద్ర హోంశాఖ కీలక నోటిఫికేషన్ విడుదల చేసింది. స్వాతంత్ర్యం అనంతరం తొలిసారిగా సమగ్ర కుల గణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. జనగణనలో పౌరులను అడిగే 40 ప్రశ్నలతో కూడిన జాబితాను రిజి స్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నోటిఫై చేసింది. జనగణన ప్రశ్నావళిలోని 10వ ప్రశ్నగా ఎస్సీ, ఎస్టీ, కులానికి సంబంధించిన వివరాలను నమోదు చేసేందుకు ప్రత్యేక అవకాశం కల్పించారు.

▸▸వివరాలు 6లో..

# ఘనంగా హర్ ఘర్ తిరంగా

కోడేరు ఆగస్టు 14 (నినాదం). కోడేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం నాడు హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు మేరా యువ భారత్ ఆధ్వర్యంలో జిల్లా యూత్ కోఆర్డినేటర్ కోటా నాయక్ ఆదేశాల మేరకు జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎస్ రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవేని నరసింహులు మాట్లాడారు ప్రతి ఒక్క విద్యార్థి నీ విద్యార్థులు దేశభక్తి భావం కలిగి ఉండాలని మన దేశంపై ఎల్లప్పుడూ ప్రేమ అనురాగాలు ఉండాలని ఆయన విద్యార్థిని విద్యార్థులకు సూచించారు సమాజంలో జాతీయ జెండా ఆవశ్యకత గురించి తెలియజేయాలని ఆయన విద్యార్థిని విద్యార్థులకు సూచించారు ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగు కార్యక్రమంలో జాతీయ జెండాలను పంపిణీ చేశారు . జెండా ఆవశ్యకతను ఇతరులకు తెలియజేయాలని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

DANLAW TECHNOLOGIES INDIA LIMITED

## DANLAW TECHNOLOGIES INDIA LIMITED

యూనిట్ నెం.లు : 201, 202 & 203, గౌర పాంటైన్‌హెడ్, హుడా టెక్నో ఎన్‌క్లేవ్, మాదాపూర్, హైదరాబాద్- 500081
CIN : L72200TG1992PLC015099, Email ID: info@danlawtech.com Ph +91-40-23542499, Fax +91-40-23541671

**30 జూన్, 2026 నాటి త్రైమాసిక ముగింపు కొరకు ఆడిట్ కాని ఆర్థిక ఫలితాల సారాంశం**
అకౌంటింగ్ స్టాండర్డ్ (Ind AS) కు అనుగుణంగా — రూ. లక్షలలో

| వివరములు | త్రైమాసికపు ముగింపు | | | సంవత్సర ముగింపు |
|---|---|---|---|---|
| | 30-06-2026 | 31-03-2026 | 30-06-2026 | 31-03-2026 |
| (దిగువ గమనికలను రిఫర్ చేయండి) | (ఆడిట్ కానివి) | (ఆడిట్ అయినవి) | (ఆడిట్ కానివి) | (ఆడిట్ అయినవి) |
| ఆపరేషన్స్ నుండి ఆదాయం | | | | |
| (ఎ) ఆపరేషన్స్ నుండి రెవెన్యూ | 7,372.16 | 8,003.31 | 5,477.02 | 26,195.55 |
| (బి) ఇతర ఆదాయం | 18.73 | 28.61 | 29.47 | 104.86 |
| మొత్తం రెవెన్యూ | 7,390.89 | 8,031.92 | 5,506.49 | 26,300.41 |
| పన్నుకు పూర్వము ప్రస్తుత కాలముకు లాభము / (నష్టము) | 795.06 | 1,283.19 | 468.60 | 3,101.32 |
| పన్ను తర్వాత ప్రస్తుత కాలముకు లాభము / (నష్టము) | 593.17 | 953.51 | 347.12 | 2,298.89 |
| ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం | 593.17 | 953.36 | 347.12 | 2,298.74 |
| ఈక్విటీ వాటా మూలధనం | 487.07 | 487.07 | 487.07 | 487.07 |
| గత అకౌంటింగ్ సంవత్సరపు బ్యాలెన్స్ షీట్ ప్రకారం రీవాల్యూయేషన్ రిజర్వులు మినహా రిజర్వులు | | | | |
| ఒక వాటాకు ఆదాయములు | | | | |
| (ఎ) బేసిక్ | 12.18 | 19.58 | 7.13 | 47.20 |
| (బి) డైల్యూటెడ్ | 12.18 | 19.58 | 7.13 | 47.20 |

**గమనికలు:**
1) పైన తెలిపిన ఫలితములు ఆడిట్ కమిటీచే సమీక్షించబడి మరియు 14 ఆగస్టు, 2026న జరిగిన వారి సమావేశంలో డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడినవి.
2) పైన తెలిపిన వివరమైన ఆర్థిక ఫలితాల నమూనా సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్ వద్ద దాఖలు చేయబడినవి. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి సారాంశము కంపెనీ వెబ్‌సైట్ అనగా www.danlawtechnologies.com మరియు స్టాక్ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా www.bseindia.com లో లభించును.

ఫలితాలు చూడదానికి క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14.08.2026

బోర్డు డైరెక్టర్ల తరపున మరియు కొరకు
రాజు ఎస్ దండు
చైర్మన్
DIN : 00073484

# ఇంట్లో ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య



ఆమనగల్లు, ఆగస్టు14 (నినాదం): కడ్తాల్ మండలం మైసిగండికి చెందిన జబ్బర్ లాల్ శుక్రవారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై వరప్రసాద్ తెలిపారు. మృతుని భార్య మరొకరితో సన్నిహితంగా ఉంటుందన్న అనుమానంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఆయన ఆత్మహత్య చేసుకున్నట్లు వివరించారు. మృతునికి చిన్నారు లైన ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు చెప్పారు. మృతుడి సోదరి స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## VEDAVAAG SYSTEMS LIMITED

CIN: L72200TG1998PLC029240
1-89/జి/113, ఎస్ఆర్, 3వ అంతస్తు, పార్క్ వ్యూ, గఫూర్ నగర్, మాదాపూర్, హైదరాబాద్-500081 ఫోన్: 70324 95959, ఇ-మెయిల్: info@vedavaag.com

**30.06.2026 నాటి త్రైమాసిక ముగింపు కొరకు ఆడిట్ కాని ఆర్థిక ఫలితాల నమూనా** — రూ. లక్షలలో

| వివరములు | స్టాండ్ఎలోన్ | | | | కన్సాలిడేటెడ్ | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | త్రైమాసికపు ముగింపు | | | సంవత్సర ముగింపు | త్రైమాసికపు ముగింపు | | | సంవత్సర ముగింపు |
| | 30.06.2026 (ఆడిట్‌కానివి) | 31.03.2026 (ఆడిట్‌అయినవి) | 30.06.2025 (ఆడిట్‌కానివి) | 31.03.2026 (ఆడిట్‌అయినవి) | 30.06.2026 (ఆడిట్‌కానివి) | 31.03.2026 (ఆడిట్‌అయినవి) | 30.06.2025 (ఆడిట్‌కానివి) | 31.03.2026 (ఆడిట్‌అయినవి) |
| ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం | 1,896.65 | 3,338.13 | 2,563.75 | 9,541.07 | 2,211.75 | 4,952.56 | 3,110.91 | 12,868.11 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము/నష్టం (పన్ను, మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటములకు ముందు) | 127.44 | 15.90 | 230.16 | 531.55 | 149.18 | 53.35 | 303.94 | 723.27 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము/నష్టం పన్నుకు పూర్వము, (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటములకు తరువాత) | 127.44 | 15.90 | 230.16 | 531.55 | 149.18 | 53.35 | 303.94 | 723.27 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము/నష్టం పన్ను తరువాత, (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటములకు తరువాత) | 94.79 | 2.65 | 161.22 | 376.45 | 110.01 | 20.52 | 215.50 | 520.28 |
| ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ముఖ విలువ ఒక్కొక్కటి రూ. 10/-) | 2,346.42 | 2,346.42 | 2,346.42 | 2,346.42 | 2,346.42 | 2,346.42 | 2,346.42 | 2,346.42 |
| ఇతర ఈక్విటీ | | | | 11,517.00 | | | | 12,930.54 |
| ఒక వాటాకు ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 10/-) | | | | | | | | |
| 1. బేసిక్ రూ. | 0.40 | 0.01 | 0.69 | 1.60 | 0.47 | 0.09 | 0.92 | 2.22 |
| 2. డైల్యూటెడ్ రూ. | 0.40 | 0.01 | 0.69 | 1.60 | 0.47 | 0.09 | 0.92 | 2.22 |

**గమనికలు:**
ఎ) సెబి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద పైన తెలిపిన ఆడిట్ కానీ ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనా సారాంశం స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వద్ద దాఖలు చేయడమైనది. ఆడిట్ కానీ ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా www.bseindia.com, www.vedavaag.comలో లభించును.
బి) కంపెనీ యొక్క పైన తెలిపిన ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14.08.2026న జరిగిన వారి సమావేశములో డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడినవి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14.08.2026

డైరెక్టర్ల బోర్డు ద్వారా మరియు తరపున
సం/- జె. మురళి కృష్ణ,
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00016054

# నూతన ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన శ్రీకాంత్ రెడ్డి




**వలిగొండ, ఆగస్టు 14 (నినాదం):** మండల నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా ఏమిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి భాధ్యతలు స్వీకరించారు. ఈయన నల్గొండ జిల్లా వాడపల్లి ఎస్ఐ గా పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా వలిగొండ ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ యుగంధర్ గౌడ్, భువనగిరి ఎస్పీ ఆఫీస్ వీఆర్ కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తామని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. గంజాయి రవాణా అరికట్టేందుకు కృషి చేస్తానని, మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా గట్టి చర్యలు తీసుకుంటానని తెలిపారు. బదిలీపై వెళ్లిన ఎస్ఐ యుగంధర్ గౌడ్ కు పోలీస్ సిబ్బంది వీడ్కోలు పలికి నూతన ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ఘన స్వాగతం పలికారు.

## రాశీ రిఫ్రాక్టరీస్ లిమిటెడ్

RASI REFRACTORIES
రిజిస్టర్డ్ ఆఫీస్ & కార్పొరేట్ ఆఫీస్: ఇం.నెం.15-145/9, కోందండ రామ్ నగర్, శారద టాకీస్ దగ్గర, సరూర్‌నగర్, హైదరాబాద్-500060 ఇ-మెయిల్: marketing@raasi.in, CIN : No. L26920TG1981PLC003339

**30 జూన్, 2026 త్రైమాసిక ముగింపు కొరకు ఆడిట్‌కాని స్వతంత్ర ఆర్థిక ఫలితాల సారాంశం** (రూ. లక్షలలో)

| క్ర. సం. | వివరములు | స్వతంత్ర | | | |
|---|---|---|---|---|---|
| | | త్రైమాసిక ముగింపు | | | సం॥ ముగింపు |
| | | 30-06-2026 ఆడిట్ కానివి | 31-03-2026 ఆడిట్ అయినవి | 30-06-2025 ఆడిట్ కానివి | 31-03-2026 ఆడిట్ అయినవి |
| 1 | ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం | 1,448.48 | 1,054.42 | 1,084.21 | 5,523.00 |
| 2 | ప్రస్తుత కాలానికి నికరలాభం (పన్ను, మినహాయించిన /అసాధారణ ఐటమ్స్ పూర్వము) | 41.21 | (206.68) | 27.60 | 18.99 |
| 3 | ప్రస్తుత కాలానికి నికర లాభం పన్నుకు పూర్వము, (మినహాయించిన/ అసాధారణ ఐటమ్స్ తర్వాత) | 41.21 | (203.24) | 27.60 | 15.55 |
| 4 | ప్రస్తుత కాలానికి నికర లాభం పన్ను తర్వాత (మినహాయించిన/ అసాధారణ ఐటమ్స్ తర్వాత) | 41.21 | (208.09) | 27.60 | 10.70 |
| 5 | ప్రస్తుత కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలానికి లాభం పన్ను తర్వాత మరియు ఇతర సమగ్ర అదాయం పన్ను తర్వాత కలిగివున్నాయి) | 41.21 | (208.09) | 27.60 | 10.70 |
| 6 | పెయిడ్-అప్ ఈక్విటీ వాటా మూలధనం | 47.13 | 47.13 | 47.13 | 47.13 |
| 7 | ఒక వాటాకు ఆదాయములు (ఇపిఎస్) (బేసిక్ & డైల్యూటెడ్) | 0.87 | (4.42) | 0.59 | 0.23 |

**గమనిక :**
సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద 30 జూన్, 2026 త్రైమాసిక ముగింపు కొరకు పైన తెలిపిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనా సారాంశం స్టాక్ఎక్స్ఛేంజ్ వద్ద దాఖలు చేయబడినవి. 30 జూన్, 2026 త్రైమాసిక ముగింపు కొరకు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా (www.bseindia.com) వద్ద లభించును.

ప్రదేశం : హైదరాబాద్
తేది : 14.08.2026

రాశీ రిఫ్రాక్టరీస్ లిమిటెడ్ కొరకు
సం/-
వెంకన్న కొండ
మేనేజింగ్ డైరెక్టర్ (DIN 07957786)

## SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

SMFG Grihashakti — Nayi Asha. Naya Vishwas.
కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051.
రిజిస్టర్డ్ కార్యాలయం: కామర్‌జోన్ ఐటీ పార్క్, టవర్ బి, 1వ అంతస్తు, నెం. 111, మౌంట్ పూనమల్లి రోడ్, పోరూర్, చెన్నై - 600116, తమిళనాడు

**స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకం కొరకు 30 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తులను ("సెక్యూర్డ్ అస్సెట్స్") SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఇకముందు SMHFCగా పిలువబడుతుంది) ("సెక్యూర్డ్ క్రెడిటార్") వారి అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి SMHFC వారికి రావలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు విడిపించుకొనే తేదీ వరకు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో వసూలు చేసుకొనేందుకు దిగువ తెలిపిన తేదీ మరియు సమయమున **"అక్కడ ఏదైతే ఉన్నదో అది" "అక్కడ ఎలా ఉన్నదో అలా" "అక్కడ ఏమున్నదో అది మొత్తం"** ప్రాతిపదికన అమ్మబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)ల పేరు, రుణ ఖాతా నెం. | ఆస్తుల వివరణ | రిజర్వు ధర / ధరావత్తు | ఇ-వేలం తేది & సమయం | ధరావత్తు దాఖలుకు తేది |
|---|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నెం.: 605639211766259 1. తౌటం మహేందర్ తండ్రి కొమురయ్య 2. తౌటం లావణ్య | సబ్ రిజిస్ట్రార్ వరంగల్ ఫోర్ట్ మరియు వరంగల్ జిల్లా రిజిస్ట్రార్ యొక్క రిజిస్ట్రేషన్ అధికార పరిధిలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ సిటీ మరియు జిల్లా, గొర్రెకుంటలోని సర్వే నెం. 126లోని లేబర్ కాలనీ వద్ద ఫోర్ట్ వరంగల్ గ్రా॥లోని బ్లాక్ నెం. 1 మరియు వార్డు నెం. 11లో 150.00 చ॥గ॥లు లేదా 125.41 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** సిహెచ్. సదానందం ఖాళీ ప్లాటు, **పడమర:** లద్దే రాజు (అమ్మకందారు) ఖాళీ ప్లాటు భాగము, **ఉత్తరం:** బి.ఎ.డి. దాస్ గౌడ్ మరియు కొమురయ్యల యొక్క ఖాళీ ప్లాటు, **దక్షిణం:** 30'-0" వెడల్పు రోడ్డు. | రూ. 17,70,000/- / రూ. 1,77,000/- | 22.09.2026 ఉ. 11.00 గం॥ల నుండి మ. 01.00 గం॥ల వరకు | 21.09.2026 |

అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు మా/సెక్యూర్డ్ క్రెడిటార్స్ యొక్క వెబ్‌సైట్ మరియు క్రింద తెలిపిన వెబ్‌సైట్ చిరునామా లింక్ (https://BidDeal.in and https://www.grihashakti.com/pdf/E-Auction.pdf)కు రెఫర్ చేస్తూ అనుసంధానం చేయడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు లుక్క రంజిత్ బాబు, మొబైల్ నెం. 8885161710, ఇ-మెయిల్: Lukka.RanjithBabu@grihashakti.com, శ్రీ నిలోయ్ దే, అతని మొబైల్ నెం. 8655619157, ఇ-మెయిల్: Niloy.Dey@grihashakti.com లకు సంప్రదించవచ్చును.

ప్రదేశం: వరంగల్, తెలంగాణ
తేది: 12.08.2026

సం/- అధీకృత అధికారి,
SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

## SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

SMFG Grihashakti — Nayi Asha. Naya Vishwas.
కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051.
రిజిస్టర్డ్ కార్యాలయం: కామర్‌జోన్ ఐటీ పార్క్, టవర్ బి, 1వ అంతస్తు, నెం. 111, మౌంట్ పూనమల్లి రోడ్, పోరూర్, చెన్నై - 600116, తమిళనాడు

**స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తులను ("సెక్యూర్డ్ అస్సెట్స్") SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఇకముందు SMHFCగా పిలువబడుతుంది) ("సెక్యూర్డ్ క్రెడిటార్") వారి అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి SMHFC వారికి రావలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు విడిపించుకొనే తేదీ వరకు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో వసూలు చేసుకొనేందుకు దిగువ తెలిపిన తేదీ మరియు సమయమున **"అక్కడ ఏదైతే ఉన్నదో అది" "అక్కడ ఎలా ఉన్నదో అలా" "అక్కడ ఏమున్నదో అది మొత్తం"** ప్రాతిపదికన అమ్మబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)ల పేరు, రుణ ఖాతా నెం. | ఆస్తుల వివరణ | రిజర్వు ధర / ధరావత్తు | ఇ-వేలం తేది & సమయం | ధరావత్తు దాఖలుకు తేది |
|---|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నెం.: 605639511427619 & 605639211398410 1. ఆకారపు సరిత భర్త ఆకారపు రాము, 2. ఆకారపు రాము తండ్రి ఆకారపు సోమయ్య, 3 శ్రీ వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ (యజమాని) | వర్ధన్నపేట, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధిలోని రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్, రెవెన్యూ జిల్లా వరంగల్, జిపి కొత్తూర్ పరిధిలోని వరంగల్ జిల్లా, రాయపర్తి మం॥, కోహరార్ గ్రా॥ వద్ద 784.00 చ॥అ॥లు లేదా 655.50 చ॥మీ॥ల విస్తీర్ణము గల ఖాళీ స్థలంతో జిఐ షీట్ రూఫ్ ప్లింత్ ఏరియా 742.50 చ॥అ॥లు, 885.00 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన జిపి ఇంటి నెం. 3-13 (పాతది), 3-13/1 (కొత్తది) గల ఆర్‌సిసి రూఫ్ నివాస గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** గ్రామపంచాయతీ రోడ్డు, **దక్షిణం:** తాళ్ళ మహేందర్ రెడ్డి వ్యవసాయ భూమి, **తూర్పు:** గాడె యాకయ్య ఇల్లు, **పడమర:** దారి. | రూ. 9,70,000/- / రూ. 97,000/- | 05.09.2026 ఉ. 11.00 గం॥ల నుండి మ. 01.00 గం॥ల వరకు | 04.09.2026 |
| 2. | రుణ ఖాతా నెం.: 616339211583462 1. సందిపాటి వసుధ భర్త బచ్చు శ్రీనాథ్ 2. శ్రీ విందు ప్రొప్రైటర్ 3. బచ్చు శ్రీనాథ్ తండ్రి బచ్చు లక్ష్మణ | తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బండ్లగూడ మం॥, బండ్లగూడ ఖల్సా గ్రా॥ వద్ద సర్వే నెం. 166 (ఇప్పుడు 18వ వార్డు & 13వ బ్లాక్ పరిధిలోకి వస్తుంది)లో 99 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 82.77 చ॥మీ॥ల విస్తీర్ణముతో గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కలిగి ఉన్న మున్సిపల్ నెం. 8-1-131 (పాతది), 8-1-131/ఎఫ్ (కొత్తది) గల గృహము యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** రోడ్డు, **పడమర:** టి. సురేందర్ యాదవ్ పోర్షన్, **ఉత్తరం:** రోడ్డు. | రూ. 35,60,000/- / రూ. 3,56,000/- | 05.09.2026 ఉ. 11.00 గం॥ల నుండి మ. 01.00 గం॥ల వరకు | 04.09.2026 |

అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు మా/సెక్యూర్డ్ క్రెడిటార్స్ యొక్క వెబ్‌సైట్ మరియు క్రింద తెలిపిన వెబ్‌సైట్ చిరునామా లింక్ (https://BidDeal.in and https://www.grihashakti.com/pdf/E-Auction.pdf)కు రెఫర్ చేస్తూ అనుసంధానం చేయడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు లుక్క రంజిత్ బాబు, మొబైల్ నెం. 8885161710, ఇ-మెయిల్: Lukka.RanjithBabu@grihashakti.com, శ్రీ నిలోయ్ దే, అతని మొబైల్ నెం. 8655619157, ఇ-మెయిల్: Niloy.Dey@grihashakti.com లకు సంప్రదించవచ్చును.

ప్రదేశం: వరంగల్/హైదాబాద్, తెలంగాణ
తేది: 12.08.2026

సం/- అధీకృత అధికారి,
SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

## క్రోమ్ సిలికాన్ లిమిటెడ్

(పూర్వపు) విబిసి ఫెర్రో అల్లాయిస్ లిమిటెడ్)
రిజిస్టర్డ్ ఆఫీస్: 6-2-913/914, 3వ అంతస్తు, ప్రొగ్రెసివ్ టవర్స్, ఖైరతాబాద్, హైదరాబాద్-500004.
CIN: L27101TG1981PLC003223, Website: www.chromesilicon.com, E-mail: vbcfalhyd@gmail.com

**30 జూన్, 2026తో ముగిసిన త్రైమాసికపు ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాలు** (రూ. లక్షలలో)

| క్ర. సం. | వివరములు | త్రైమాసికపు ముగింపు | | | సంవత్సర ముగింపు |
|---|---|---|---|---|---|
| | | 30.06.2026 ఆడిట్‌కానివి | 31.03.2026 ఆడిట్‌అయినవి | 30.06.2025 ఆడిట్‌కానివి | 31.03.2026 ఆడిట్‌అయినవి |
| 1. | నిర్వహణల నుండి మొత్తము ఆదాయము | 174.39 | - | 23.75 | 107.19 |
| 2. | ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయించిన మరియు /లేదా అసాధారణ ఐటమ్స్‌కు ముందు) | -220.31 | -256.36 | -214.50 | -984.00 |
| 3. | ప్రస్తుత కాలానికి నికర లాభం/ (నష్టం) పన్నుకు ముందు (మినహాయించిన మరియు /లేదా అసాధారణ ఐటమ్స్‌కు తరువాత) | -220.31 | -256.36 | -214.50 | -984.00 |
| 4. | ప్రస్తుత కాలానికి నికర లాభం/ (నష్టం) పన్ను తర్వాత (మినహాయించిన మరియు /లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | -220.31 | -256.36 | -214.50 | -984.00 |
| 5. | ప్రస్తుత కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలానికి లాభం/(నష్టం) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర అదాయం (పన్ను తర్వాత) కలిగివుంటాయి) | -220.31 | -256.36 | -214.50 | -984.00 |
| 6. | చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం | 1639.50 | 1639.50 | 1639.50 | 1639.50 |
| 7. | రిజర్వులు (రివాల్యుయేషన్‌తో కలుపకుండా రిజర్వు) మునుపటి సంవత్సరం ఆడిట్ చేయబడిన బ్యాలెన్స్ షీటులో చూపిన విధంగా | -13,505.17 | -13,284.85 | -12,515.35 | -13,284.85 |
| 8 | నికర విలువ | 1,298.30 | 1,518.61 | 2,288.11 | 1,518.61 |
| 9 | డెట్ ఈక్విటీ రేషియో | NA | NA | NA | NA |
| 10 | ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 10/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిపివేసిన నిర్వహణల కొరకు) | | | | |
| | 1. బేసిక్: | -1.34 | -1.56 | -1.31 | -6.00 |
| | 2. డైల్యూటెడ్: | -1.34 | -1.56 | -1.31 | -6.00 |
| 11 | డెట్ సర్వీస్ కవరేజ్ రేషియో | NA | NA | NA | NA |
| 12 | ఇంట్రెస్ట్ సర్వీస్ కవరేజ్ రేషియో | NA | NA | NA | NA |

**గమనికలు:**
1) సెబి (లిస్టింగ్ మరియు ఇతర డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పైన తెలిపిన వివరణాత్మక నమూనా సారాంశంను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో దాఖలు చేయడమైనది. పైన తెలిపిన త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ మరియు కంపెనీల వెబ్‌సైట్ www.chromesilicon.com వద్ద కూడా లభ్యమగును.
2) పైన తెలిపిన స్వతంత్ర ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినది మరియు డైరెక్టర్ల బోర్డుచే 14.08.2026న జరిగిన సమావేశంలో ఆమోదించబడినవి.

తేది: 14.08.2026
ప్రదేశము: హైదరాబాద్

బోర్డు ఆదేశానుసారం
క్రోమ్ సిలికాన్ లిమిటెడ్ కొరకు
సం/- (పి.వి. రావ్)
పూర్తి కాలపు డైరెక్టర్
DIN : 00149599

# నిత్య 'జనగణమన'కు తొమ్మిదేండ్లు

## ప్రజల్లో దేశభక్తిని పెంచిన వినూత్న కార్యక్రమం.. 'పింగిళి' మదిలో మొదలై ఖండాంతరాలకు విస్తరణ





**జమ్మికుంట, ఆగస్టు 14 (నినాదం):** ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించాలనే సంకల్పంతో జమ్మికుంటలో ప్రారంభమైన నిత్య 'జన గణ మన' కార్యక్రమం తొమ్మిదేండ్లు పూర్తి చేసుకుంటోంది. అప్పటి జమ్మికుంట పట్టణ సీఐ పింగిళి ప్రశాంత్‌రెడ్డి 2017 ఆగస్టు 15న ప్రారంభించిన ఈ వినూత్న కార్యక్రమం నేటికీ నిర్విరామంగా కొనసాగుతోంది. జమ్మికుంటలో మొదలైన ఈ కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకుని దేశంలోని పలు ప్రాంతాల్లోనూ నిత్య జాతీయ గీతాలాపనకు శ్రీకారం చుట్టడం విశేషం.

ప్రస్తుతం కాజీపేట ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న ప్రశాంత్‌రెడ్డి జమ్మికుంట సీఐగా ఉన్న సమయంలో ప్రజల్లో జాతీయ భావనను మరింత పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ప్రతి రోజు ఉదయం 8 గంటలకు పట్టణమంతా జాతీయ గీతాన్ని ప్రసారం చేయడం, ఆ సమయంలో ప్రజలు ఎక్కడివారు అక్కడే నిలబడి జాతీయ గీతానికి గౌరవం తెలపడం జమ్మికుంటలో ఆనవాయితీగా మారింది.



**మహాయజ్ఞంలా జాతీయ గీతాలాపన**

2017 ఆగస్టు 15న ప్రారంభమైన నిత్య 'జన గణ మన' కార్యక్రమం జమ్మికుంటకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది. ప్రతిరోజూ ఉదయం 8 గంటలకు జాతీయ గీతం ప్రారంభమైన వెంటనే పట్టణంలోని ప్రజలు తమ పనులను పక్కన పెట్టి 59 సెకన్ల పాటు నిలబడి గీతాలాపనలో భాగస్వాములవుతున్నారు. తొమ్మిదేండ్లుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయం దేశభక్తిని చాటే మహాయజ్ఞంలా మారిందని పట్టణవాసులు పేర్కొంటున్నారు.

ప్రశాంత్‌రెడ్డి జమ్మికుంట నుంచి బదిలీపై వెళ్లిన తర్వాత కూడా కార్యక్రమానికి ఎలాంటి విరామం లేకుండా పోలీసులు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో జమ్మికుంట పోలీసులు నిత్య జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు.

జమ్మికుంటలో ప్రారంభమైన ఈ కార్యక్రమం స్ఫూర్తితో జగిత్యాల, గోదావరిఖని, మెట్‌పల్లి తదితర ప్రాంతాలతో పాటు హర్యానాలోని బనక్‌పూర్, షోలాపూర్, జమ్మూ కశ్మీర్, కేరళ, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ తదితర ప్రాంతాల్లోనూ నిత్య జాతీయ గీతాలాపన కార్యక్రమాలు ప్రారంభమైనట్లు స్థానికులు గుర్తుచేస్తున్నారు. తద్వారా జమ్మికుంటకు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు రావడంలో ప్రశాంత్‌రెడ్డి ప్రారంభించిన కార్యక్రమం కీలక పాత్ర పోషించిందని వారు అభిప్రాయపడుతున్నారు.

**ప్రజాసేవలోకి రావాలని ఆకాంక్ష**

పోలీస్ అధికారిగా విధులు నిర్వర్తిస్తూనే ప్రజలతో మమేకమై సామాజిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇచ్చిన ప్రశాంత్‌రెడ్డి భవిష్యత్తులో ప్రత్యక్ష ప్రజాసేవలోకి రావాలని పలువురు పట్టణవాసులు ఆకాంక్షిస్తున్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పాటు సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టే వ్యక్తులు ప్రజాసేవలో ఉంటే మరింత మేలు జరుగుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

**ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలి: జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్**

2017లో జమ్మికుంట కేంద్రంగా ప్రారంభమైన నిత్య 'జన గణ మన' కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగిస్తున్నామని పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. ప్రతి ఒక్కరూ దేశభక్తి భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. నిత్య జాతీయ గీతాలాపన ద్వారా జమ్మికుంటకు ప్రత్యేక గుర్తింపు రావడం ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగించడం సంతృప్తినిస్తోందని పేర్కొన్నారు.



జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్

# తెలంగాణ పోలీసు శాఖకు అరుదైన గౌరవం

హైదరాబాద్,ఆగస్టు14(నినాదం):

తెలంగాణ పోలీసు శాఖకు అరుదైన గౌరవం దక్కింది. 2026 స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పోలీసు శాఖకు మొత్తం 15 రాష్ట్రపతి పతకాలు ప్రకటించారు. విధి నిర్వహణలో చూపిన ధైర్యసాహసాలు, అంకితభావం, విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ పతకాలను ప్రకటించారు. ఇందులో 3 గ్యాలంట్రీ మెడల్స్, 2 విశిష్ట సేవా పతకాలు, 10 ప్రతిభావంతమైన సేవా పతకాలు ఉన్నాయి. వీరత్వానికి ప్రతీకగా అందించే గ్యాలంట్రీ మెడల్స్‌కు తెలంగాణకు చెందిన ముగ్గురు జూనియర్ కమాండోలు ఎంపికయ్యారు. బి. సత్యా రావు, కే. సందీప్ కుమార్, జే. వంశీకృష్ణ ఈ పతకాలను అందుకోనున్నారు. విధి నిర్వహణలో ప్రదర్శించిన ధైర్యసాహసాలు, అసాధారణ తెగువకు గుర్తింపుగా వీరికి ఈ పురస్కారం దక్కింది. దీర్ఘకాలంగా అత్యుత్తమ సేవలు అందించిన పోలీసు సిబ్బందికి ఇచ్చే విశిష్ట సేవా పతకాల విభాగంలో తెలంగాణ నుంచి ఇద్దరిని ఎంపిక చేశారు. విధి నిర్వహణలో నిబద్ధత, సమర్థత, సేవా ప్రస్థానాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఇక పోలీసు విధుల్లో ప్రతిభ, అంకితభావం, నిరంతర సేవలను గుర్తిస్తూ మరో 10 మందికి మెరిటోరియస్ సర్వీస్ మెడల్స్ ప్రకటించారు. దీంతో తెలంగాణ పోలీసు శాఖకు ఈసారి మొత్తం 15 పతకాలు దక్కాయి. ప్రతి ఏడాది స్వాతంత్య్ర దినోత్సవం, గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీసు, అగ్నిమాపక, హోంగార్డ్స్, పౌర రక్షణ, కారాగార సేవల సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం వివిధ విభాగాల్లో పతకాలను ప్రకటిస్తుంది. వీరత్వానికి గ్యాలంట్రీ మెడల్, అత్యుత్తమ దీర్ఘకాల సేవలకు విశిష్ట సేవా పతకం, ప్రతిభావంతమైన సేవలకు మెరిటోరియస్ సర్వీస్ మెడల్ అందిస్తారు.

# కరూరు తొక్కిసలాట బాధిత కుటుంబాలకు ఉద్యోగాలు

**హైకోర్టు తీర్పుపై సుప్రీం కోర్టు స్టే విధింపు**

**న్యూఢిల్లీ, నినాదం:**

కరూర్ తొక్కిసలాటలో మృతుల కుటుంబసభ్యులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడాన్ని రద్దు చేస్తూ గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీం కోర్టు తాజాగా స్టే విధించింది. దీంతో, తమిళనాడు సీఎం విజయ్‌కు స్వల్ప ఊరట లభించినట్లయ్యింది. ఈ కేసులో జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ కే వినోద్‌లతో కూడిన ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. బాధితులకు నగదు రూపంలో సాయం చేస్తే అభ్యంతరం చెప్పే వారా? అని పిటిషనర్లను ప్రశ్నించింది. కుటుంబంలోని సంపాదన పరుడైన ఒకే ఒక వ్యక్తి మరణిస్తే కుటుంబసభ్యుల్లో ఎవరోకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడానికి అభ్యంతరం చెబుతారా? ప్రభుత్వ విధానాన్ని ప్రశ్నించేందుకు వి రెవరు? అని ప్రశ్నించింది. గతేడాది టీవీకే ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో తొక్కిసలాటలో పలువురు మరణించిన విషయం తెలిసిందే. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన టీవీకే అధినేత విజయ్ మృతుల కుటుంబసభ్యులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తూ జీవో జారీ చేశారు. అయితే, ఈ జీవోను జులై 27న హైకోర్టు కొట్టేసింది. ఆర్టికల్ 14, 15ను ప్రభుత్వ జీవో ఉల్లంఘిస్తోందని అభిప్రాయపడింది. ప్రతి ప్రభుత్వ విభాగంలో కారుణ్య నియామకాలు ఆశిస్తున్న వారు ఎందరో ఉంటారని ఈ సందర్భంగా హైకోర్టు అభిప్రాయపడింది. వారి అవసరాలను పక్కన పెట్టి కరూర్ తొక్కిసలాట బాధితులకు ప్రభుత్వ ఉద్యోగాలు ముందుగా ఇవ్వడం సబబు కాదని పేర్కొంది. ఆర్టికల్ 162 ప్రకారం ఈ జీఓ జారీ చేశామన్న ప్రభుత్వ వాదనను సైతం కోర్టు తోసిపుచ్చింది. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా అధికారాలు వినియోగించాలని ప్రభుత్వానికి స్పష్టం చేసింది. అగ్నిప్రమాదాలు, రోడ్డు ప్రమాదాల్లో ప్రభుత్వ తప్పిదాలు ఉండే అవకాశం ఉన్నప్పటికీ బాధితులకు కారుణ్య నియామకం కింద ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వని విషయాన్ని కోర్టు ఈ సందర్భంగా ప్రస్తావించింది. ఈ కేసులో కారుణ్య నియామకాలకు అనుమతిస్తే ఒక ప్రమాదకరమైన ఒరవడికి నాంది పలికినట్టు అవుతుందని హైకోర్టు అప్పట్లో పేర్కొంది.

# జనగణన 2027పై కేంద్ర హోంశాఖ కీలక నోటిఫికేషన్

దేశంలోనే తొలిసారిగా యాప్‌లు, డిజిటల్ సాధనాల ద్వారా జనాభా లెక్కల సేకరణ చేపట్టనున్నారు. 15 రోజుల పాటు స్వయంగా వివరాలను నమోదు చేసుకునే అవకాశాన్ని కల్పించనున్నారు. రూ.11,718.24 కోట్ల అంచనా వ్యయంతో జనగణన`2027ను రెండు దశల్లో నిర్వహించనున్నారు. తొలి దశలో 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య గృహాల నమోదు, వసతులకు సంబంధించిన వివరాల సేకరణ చేపట్టనున్నారు. రెండో దశలో 2027 ఫిబ్రవరిలో జనాభా, విద్య, ఉపాధి, కులానికి సంబంధించిన వివరాల సేకరణ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. జనగణనలో పౌరులు అందించే వ్యక్తిగత వివరాలకు చట్టపరమైన రక్షణ కల్పించారు. సెన్సస్ యాక్ట్, 1948లోని సెక్షన్ 15 ప్రకారం పౌరుల వ్యక్తిగత సమాచారానికి పూర్తి చట్టబద్ధ రహస్య రక్షణ ఉంటుంది.

## ఇకనుంచి స్మార్ట్ రేషన్ కార్డులు

ట్యాంపరింగ్‌కు అవకాశం లేకుండా ఏర్పాటు
నేడు సంగారెడ్డిలో సిఎం చేతుల మీదుగా విడుదల

స్వాతంత్య్ర దినోత్సవం రోజున సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారం భించిన వెంటనే లబ్దిదారులకు పంపిణీ చేసేందుకు పౌరసరఫరాల శాఖ అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. గతంలో దారిద్య రేఖకు దిగువ ఉన్నవారికి తెలుపు రంగు కార్డులు, ఎగువనున్నవారికి గులాబీ రంగు కార్డులు ఉండేవి. గులాబీ రంగు కార్డుదారులకు బియ్యం మినహా ఇతర సరుకులు పంపిణీ చేసేవారు. రేషన్ దుకాణాల ద్వారా బియ్యం పంపిణీకి పరిమితం కావడంతో గత ప్రభుత్వం గులాబీ కార్డులను రద్దు చేసింది.ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, ఆధునికంగా మార్చే దిశగా ఎలాంటి ట్యాంపరింగ్ చేయడానికి వీలులేని విధంగా ఏటీఎం, పాన్‌కార్డు మాదిరిగా డిజిటలైజేషన్, స్మార్ట్ టెక్నాలజీ ఆధారితంగా పంపిణీ చేసే పీవీసీ కార్డు, చిప్, బార్‌కోడ్, డిజిటల్ వెరిఫికేషన్ వంటి టెక్నాల జీతో స్మార్ట్ రేషన్‌కార్డులు ముద్రించారు. కార్డు స్కాన్ చేయడంతో అందులో ఉన్న కుటుంబ సభ్యులకు పూర్తి సమాచారం వస్తుంది. ఆధునిక భద్రతా ఫీచ ర్లను పొందుపరచి స్మార్డ్ కార్డులు లబ్దిదారులను ఆగస్టు 15 స్వాతంత్య్ర దినోత్సవం రోజు నుంచి లబ్దిదారులకు చేరనున్నాయి. ప్రభుత్వం ఇప్పటికే రేషన్ సరుకులు బయోమెట్రిక్ ద్వారా రేషన్ దుకాణాల్లో ఎక్కడైనా సరుకులు పొందే అవకాశం ఉంది. అయితే కొన్ని ప్రాంతాల్లో లబ్దిదా రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. స్మార్ట్ కార్డు ద్వారా రాష్ట్రంలోని ఏ రేషన్ దుకాణంలోనైనా సరుకులు పొందడానికి సులువుగా మారు తుంది. క్యూఆర్ కోడ్ ఉండడంతో కార్డులు డూప్లికేట్ కాకుండా ఉంటుంది. జిల్లాల్లో ప్రస్తుతం రేషన్‌కార్డు కలిగిన లబ్దిదారులందరికీ స్మార్ట్ కార్డులను రేషన్ షాప్‌లో పాత కార్డు చూపించి స్మార్ట్ కార్డును పొందవచ్చు. అంతే కాకుండా టీఎస్ఈపాస్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని కూడా స్మార్ట్ కార్డు తీసుకునే వీలు కల్పిస్తున్నారు. కొత్తగా అందించే స్మార్ట్ రేషన్ కార్డులు ముందు భాగంలో కుటుంబ యజమాని ఫొటో, రేషన్ కార్డు నంబర్, రేషన్ దుకాణం నంబర్ ముద్రిస్తారు. కార్డు వెనకవైపు కుటుంబ సభ్యుల వివరాల తో పాటు ఇతర అవసరమైన సమాచారాన్ని పొందుపరిచారు.

## సిఎం రేవంత్ రెడ్డి భూ కుంభకోణం

మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీలో అబద్దాలు చెబితే, కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ భూ కేటాయింపులను స్వయంగా ఒప్పుకున్నారని వివరించారు. రికార్డుల్లో కొండల్ రెడ్డి పేరు లేకుండా బినామీలను పెట్టారని ఆరోపించారు. కర్ణాటక 'ముడా' తరహాలోనే తెలంగాణలో టెస్సెరాక్ట్ భూ కుంభకోణం సాగిందని దుయ్యబట్టారు. టెస్సెరాక్ట్ భూ కేటాయింపులను వెంటనే నిలిపివేసి రద్దు చేయాలని , సీఎం రేవంత్ రెడ్డి పాత్రపై విచారణ కోసం నివేదికను గవర్నర్‌కు పంపాలని డిమాండ్ చేశారు. మంత్రి శ్రీధర్ బాబు, టీజీఐఐసీ అధికారులపై అవినీతి నిరోధక చట్టం, బీఎనఎస్ సెక్షన్ల కింద విచారణకు బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

## నేరాల స్వరూపం మారుతోంది

కొన్నేళ్ల క్రితం వరకు ఫిజికల్ దోపిడీలు జరిగేవని.. కానీ ఇప్పుడు నార్కోటిక్, సైబర్ నేరాలు పెరిగాయని వెల్లడించారు. నార్కోటిక్స్ బారిన పడి విద్యార్థులు, యువకులు తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. సైబర్ నేరాల బారినపడుతున్న వారు.. ఫిర్యాదు చేయడానికి కూడా వెనకాడుతున్నారని చెప్పుకొచ్చారు. సైబర్ నేరాల బారినపడుతున్న వారు.. ఎవరు ఏం అనుకుంటారోనని బయటకు కూడా చెప్పుకోవడం లేదని డీజీపీ అన్నారు. తాము 40 రకాల సైబర్ నేరాలను గుర్తించామని తెలిపారు. ఇందులో ఎక్కువగా ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్ ఉంటున్నాయని వివరించారు. తాము ఎంత అడ్డుకట్ట వేస్తున్నా.. సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూ కొత్తగా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

## దేశ విభజనతో ఎన్నో జీవితాలు చిన్నాభిన్నం

అల్లర్లలో ప్రాణాలు కోల్పోయిన వారికి గుర్తుగా 2021 నుంచి కేంద్రం దీనిని పాటిస్తోంది. ఈ విభజన ఎన్నో జీవితాలను చిన్నాభిన్నం చేసింది. ఎన్నో కుటుంబాలు చెల్లాచెదురయ్యాయి. నాడు విభజన గాయాల బాధితులు ప్రియమైన వారిని కోల్పోయారు. అంతులేని బాధను అనుభవించారు. అంతటి భయానక పరిస్థితుల నుంచి ప్రజలు తమ జీవితాలను పునర్నిర్మించుకున్నారు. ప్రతికూలతలను విజయంగా మార్చుకున్నారు. దేశ ప్రగతికి దోహదపడ్డారు. సామరస్యం, సౌభ్రాతృత్వాన్ని పరిరక్షించడానికి, వికసిత్ భారత్ నిర్మాణానికి సమష్టిగా కృషిచేసేలా వారి జీవితాలు మనందరికి స్ఫూర్తినిస్తాయని మోదీ పేర్కొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులపై మోడీ ఫోటో పెట్టాలి



కేంద్రమే అధిక మొత్తంలో బియ్యం వాటా ఇస్తోందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ఆరు కిలోల బియ్యంలో ఐదు కిలోలు కేంద్రం ఇస్తున్నవేనని ఎంపీ పేర్కొన్నారు. ఒక్క కిలో బియ్యం ఇస్తూ కార్డుపై ముగ్గురు కాంగ్రెస్ నేతల ఫొటోలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలతో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వడాన్ని రఘునందన్ రావు ఆక్షేపించారు. మోదీ ఫొటో లేకపోవడంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో 1.06 కోట్ల రేషన్ కార్డుల పంపిణీపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సుమారు 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, కొత్తగా ఎన్ని ఇస్తున్నారో ప్రభుత్వం వెల్లడించాలన్నారు. రేషన్ కార్డుల ముద్రణ ఖర్చులు, టెండర్ల వివరాలు బయటపెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎంపీ డిమాండ్ చేశారు. కార్డుల ముద్రణ కాంట్రాక్ట్ ఎవరికి ఇచ్చారు, ఎన్ని కోట్లు ఖర్చు చేస్తున్నారనే వివరాలను వెల్లడించాలన్నారు. అదే విధంగా, రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీ లను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని, వారికి గౌరవ వేతనం చెల్లించాలని పేర్కొన్నారు. పెంచిన రేషన్ డీలర్ల కమిషన్‌ను వెంటనే ఇవ్వాలని, బియ్యంలో నూకలు ఎక్కువగా ఉన్నాయన్న ఫిర్యాదులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రేషన్ కార్డుల ద్వారా తెలంగాణలోని పేదలకు మరిన్ని నిత్యావసర సరకులు అందించాలని సూచించారు. కర్ణాటక తరహాలో కందిపప్పు, నూనె, రాగులు, చక్కెర, గోధుమలు ఇవ్వాలని.. బియ్యం వద్దనుకునే వారికి ప్రత్యామ్నాయ ఆహార ధాన్యాలు అందించాలన్నారు. పేదల ఆహార భద్రతపై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి చూపాలని అన్నారు. అలాగే, రేషన్ కార్డుల పంపిణీని పునఃపరిశీలించాలని, మోదీ ఫొటోతో కొత్త కార్డులు ముద్రించాలని ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు.

# డిసెంబర్‌లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

ఎంపి రఘురామిరెడ్డి కూడా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యంగా హైదరాబాద్, గ్రేటర్ పరిధిలోని సిటిజన్స్ అర్బన్ రీస్ట క్చరింగ్ అండ్ ఎకానమీ ప్రాజెక్ట్ పరిధిలో నిర్మించతలపెట్టిన ఇందిరమ్మ ఇళ్లకు భూకేటాయింపులు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అర్హులైన పేద, మధ్యతరగతి వర్గాలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు స్థలాల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించింది. ఇకపోతే గ్లోబల్ సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను కేబినెట్ ఏర్పాటు చేయనుంది. గత ఏడాది కంటే ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈసారి 'ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో ఈ సదస్సు నిర్వహించనుంది. ఫ్యూచర్ సిటీ ప్లాన్‌ను ప్రజలకు వివరించనుంది. తెలంగాణలో డిఫెన్స్, ఏరో స్పేస్, ఫార్మాతో పాటు వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా సదస్సు నిర్వహించనుంది. వివిధ రంగాల్లో తెలంగాణ స్టార్టప్, పరిశ్రమలు సాధించిన విజయాలు.. వివిధ రంగాల కొత్త ఆవిష్కరణల ప్రదర్శన ఏర్పాటు చేయాలని ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర సచివాలయంలో 3 గంటలపాటు జరిగిన ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గత ఏడాది కంటే ఘనంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. క్యూర్ పరిధిలోని ఆటోలను ఈవీలుగా మార్చేందుకు ప్రత్యేక పథకం అమలు చేయనున్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. దీనికి సంబంధించి అన్ని జిల్లాల్లో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. గతంలో రాష్ట్రంలో 2.81కోట్ల మంది రేషన్‌కార్డు లబ్దిదారులుండగా.. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్తగా




62 లక్షల రేషన్ కార్డులను జారీ చేసిందని తెలిపారు. దీంతో ఆ సంఖ్య 3.42 కోట్లకు చేరిందన్నారు. ఈ ఏడాది డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో సబ్ కమిటీతో పాటు సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు చెప్పారు. గత ఏడాది తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఆవిష్కరించినట్లే.. ఈసారి 'ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో సదస్సు నిర్వహణకు ఆమోదం తెలిపిందన్నారు. ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీ ప్లాన్ ఆవిష్కరించనున్నట్లు చెప్పారు. ప్రధానంగా రాష్ట్రంలో డిఫెన్స్, ఏరో స్పేస్, ఫార్మా రంగాల్లో పరిశ్రమలు, పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా ఈసారి సదస్సు జరుగుతుందన్నారు. వివిధ రంగాల్లో ఇప్పటికే తెలంగాణ స్టార్టప్‌లు, పరిశ్రమలు సాధించిన విజయాలు.. వివిధ రంగాల కొత్త ఆవిష్కరణలకు సంబంధించి ఎగ్జిబిషన్, స్టాళ్లను ఏర్పాటు చేయాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి చెప్పారు. వానాకాలం పంటకు సంబంధించి ఏడు రకాల సన్న ధాన్యం సాగును ప్రోత్సహించి, వాటి సాగును పెంచేందుకు రైతులకు అవగాహన కల్పించాలని క్యాబినెట్ నిర్ణయించింది. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీ భవనాలు, రైతు వేదికల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది నుంచి ఈ ఏడు రకాల సన్నాలకే రూ.500 బోనస్ చెల్లించాలని మంత్రివర్గం తీర్మానించింది. రాష్ట్రంలోని ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కాలేజీలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కళాశాలలు సాంకేతిక విద్యా శాఖ పరిధిలో ఉన్నాయి. వీటిని తెలంగాణ ఎడ్యుకేషన్ యాక్ట్ నుంచి తొలగించి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలో చేర్చేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆదిలాబాద్, నిర్మల్, ముథోల్, బోథ్, సిర్పూర్, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో తొలివిడతగా 113 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూల్ కాంప్లెక్స్‌లు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈరోజు కొత్తగా ఆమోదించిన 7 స్కూళ్లతో కలిపి ఇప్పటివరకు 86 స్కూల్ కాంప్లెక్స్‌లకు అనుమతులు మంజూరయ్యాయి. మిగిలిన నియోజక వర్గాల్లోనూ వీలైనంత త్వరగా స్థల సేకరణ చేసి నిర్మాణాలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో కాలుష్యాన్ని నియంత్రించి హైదరాబాద్‌ను గ్రీన్ సిటీగా మార్చేందుకు రాష్ట్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది. క్యూర్ పరిధిలో నగరంలో ప్రస్తుతం 18,766 పెట్రోల్, డీజిల్ ఆటోలున్నాయి. వీటిని విద్యుత్తు వాహనాలుగా మార్చేందుకు రూ.200 కోట్లతో ప్రత్యేక పథకం అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద అర్హులైన ఆటో డ్రైవర్లకు ఒక్కో వాహనానికి గరిష్ఠంగా రూ.1.50లక్షల సబ్సిడీ అందించాలని క్యాబినెట్ నిర్ణయించింది. హైదరాబాద్ సిటీ పరిధిలో ఉన్న కాలుష్య కారక పరిశ్రమలను సిటీ శివార్లకు తరలించేందుకు ఉద్దేశించిన హిల్ట్ పాలసీ దరఖాస్తుల గడువును మరో 3 నెలలు పొడిగించేందుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. దరఖాస్తుదారుల విజ్ఞప్తుల మేరకు అక్టోబర్ 31 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. మక్తల్`నారాయణపేట`కొడంగల్ ఎత్తిపోతల ఫేజ్`2 పనుల కోసం రూ. 2,100 కోట్ల అంచనా వ్యయానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో దాదాపు లక్ష ఎకరాలకు సాగు నీరు, ఆ ప్రాంతంలో తాగు నీరు, పారిశ్రామిక అవసరాలకు ఈ ఎత్తిపోతల నుంచి అందనుంది. గూడెం దొడ్డి పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు సామర్థ్యాన్ని 1.19 టీఎంసీ నుంచి 15 టీఎంసీలకు పెంచటంతో పాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై అధ్యయనం చేసేందుకు కన్సల్టెంట్ నియామకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

# చదువుతోనే ఆత్మగౌరవం, గుర్తింపు

హైదరాబాద్,ఆగస్టు14(నినాదం):

చదువుతోనే ఆత్మగౌరవం, గుర్తింపు లభిస్తాయని, విద్య ఒక్కటే తలరాతలను మార్చే మార్గమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 150 ఏళ్ల క్రితమే జ్యోతిబా పూలే చదువే ఏకైక మార్గమని చాటిచెప్పారని, తాను చదువుకోవడంతో పాటు తన సతీమణి సావిత్రిబాయి పూలేను చదివించి ఆదర్శంగా నిలిచారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. శుక్రవారం నెక్లెస్ రోడ్డులో మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఒకవైపు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మరోవైపు ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు, జ్యోతిబా పూలే విగ్రహాలను ఆవిష్కరించుకోవడం గర్వకారణమని రేవంత్ పేర్కొన్నారు. నెక్లెస్ రోడ్ చౌరస్తా ఇప్పుడు అద్భుతంగా మారిందని చెప్పారు. ఇంతకాలం తర్వాత కూడా పూలేను ఆదర్శ పురుషుడిగా గుర్తిస్తున్నామంటే ఆయన ఆలోచనల గొప్పతనం అర్థమవుతోందని సీఎం అన్నారు. తమ ప్రభుత్వం జ్యోతిబా పూలే ఆలోచనలను కొనసాగిస్తోందని తెలిపారు. కుల నిర్మూలన, సామాజిక చైతన్యం సాధించాలంటే అందరూ కలిసి చదువుకోవడం, జీవించడం అవసరమన్నారు. అందుకే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను తీసుకొస్తున్నామని చెప్పారు. విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తున్నామని, నర్సరీ నుంచి విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. వారి స్ఫూర్తితో విద్యలో రాణించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను పారదర్శకంగా అమలు చేస్తామని, ముందుగానే నిధులు అందించే విధానాన్ని తీసుకొస్తున్నామని చెప్పారు.ఫీజులు చెల్లించలేదనే కారణంతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఏ కళాశాలా అడ్డుకోలేని విధంగా చర్యలు చేపడుతున్నామని రేవంత్ అన్నారు. సర్టిఫికెట్ ఒక్కటే ఉద్యోగానికి సరిపోదని ఆయన స్పష్టం చేశారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యతో పాటు నైపుణ్యాలను నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. స్కిల్స్ ఉంటేనే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో నర్సింగ్ రంగంలో మంచి ఉద్యోగావకాశాలు ఉన్నాయని, విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు. 2024లో టాటా సంస్థతో కలిసి 119 నియోజకవర్గాల్లో ఏటీసీలను ఏర్పాటు చేశామని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆయా కేంద్రాల్లో చేరిన విద్యార్థులకు నెలకు రూ.2 వేల స్టైఫండ్ ఇస్తున్నామని చెప్పారు. విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యాలను అందిస్తున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలంటే కేవలం మార్కులు, డిగ్రీలు సరిపోవని, నైపుణ్యాలూ అవసరమని అన్నారు. గ్రూప్`1 నియామకాల్లో బీసీలకు పెద్ద సంఖ్యలో అవకాశాలు లభించాయని తెలిపారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని వెల్లడించారు. క్రీడల్లో ప్రతిభ చూపి పతకాలు సాధించిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తున్నామని చెప్పారు. సిరాజ్, నిఖజ్, దీప్తి వంటి క్రీడాకారులకు ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు గురించి ఎంత బాధ్యతగా ఆలోచిస్తారో, తానూ అంతే బాధ్యతగా ఆలోచిస్తానని రేవంత్‌రెడ్డి అన్నారు. క్రీడల్లో రాణించి పతకాలు తీసుకొస్తే నగదు నజరానాలతో పాటు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తనదేనని చెప్పారు. సామాజిక చైతన్యంతో తమ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని సీఎం తెలిపారు. మాదిగలు దశాబ్దాలుగా పోరాడుతున్న ఎస్సీ వర్గీకరణ సమస్యను పరిష్కరించామని చెప్పారు. దేశంలో బీసీ జనగణన చేపట్టడానికి ఎవరూ ధైర్యం చేయలేదని, బ్రిటిష్ పాలన తర్వాత తొలిసారిగా బీసీల లెక్క తేల్చామని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఏడాదిలోనే కులగణన పూర్తి చేశామని తెలిపారు. కులగణనలో కొందరు మాజీ ముఖ్యమంత్రులు, మాజీ మంత్రులు పాల్గొనకుండా వ్యతిరేకించారని ఆరోపించారు. బలహీన వర్గాలకు ఉద్యోగాలు, అవకాశాలు కల్పించాలంటే వారి జనాభా లెక్కలు తెలియాలని, అందుకే కులగణన చేపట్టామని సీఎం వివరించారు. ప్రతి సమస్యను పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం ప్రజలను గొర్రెలు, బర్రెలు పెంచుకోవాలని, చెప్పులు కుట్టుకోవాలని, చేపలు పట్టుకోవాలని చెప్పిందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. బీసీలు చదువుకుని ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, మంత్రులు, ఎమ్మెల్యేలు కావద్దా? అని ప్రశ్నించారు. 'చదువు ఒక్కటే తలరాతలను మారుస్తుంది. చదువు ఒక్కటే పరిష్కారం.. అదే మార్గం' అని సీఎం అన్నారు. తెలంగాణను ప్రపంచపటంలో నిలపడానికి విద్యే మార్గమని పేర్కొన్నారు. జ్యోతిబా పూలే స్ఫూర్తితో విద్యార్థులు భవిష్యత్తులో చట్టసభల్లోకి రావాలని, డాక్టర్లు, ఇంజినీర్లు కావాలని ఆకాంక్షించారు. నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించే బాధ్యత తనదేనన్నారు. 'మీ బంగారు భవిష్యత్తు కోసం రోజుకు 18 గంటలు పనిచేస్తా. ఇంత మంచి అవకాశం మళ్లీ రాదు. ఈ ప్రభుత్వాన్ని కొనసాగించాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. అందుకే ప్రజాపాలనలో మహాత్మా జ్యోతిబా పూలే విధానాలను కొనసాగిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అన్ని వర్గాలు ఒకే చోట చదువు, జీవించడం ద్వారా కులవ్యవస్థ నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. ఏటా రూ.2,400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ముందే జమ చేస్తున్నాం. ఈ ఏడాది నుంచే దీన్ని అమల్లోకి తెచ్చాం. కళాశాలల్లో ప్రవేశాలు పొందాక ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తే నెల రోజుల్లో ఫీజు జమ అవుతుందన్నారు.



# గోదావరి పుష్కర పనుల్లో అలసత్వం తగదు

హైదరాబాద్,ఆగస్టు14(నినాదం):

'గోదావరి పుష్కరాలు`2027' నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ సెప్టెంబర్ మొదటి వారంలో పనులను ప్రారంభ మయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. ఆ మేరకు టెండర్ ప్రక్రియను ఆగస్టు చివరి నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. డా.బీ.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఆయన అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన 'గోదావరి పుష్కరాలు 2027' కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా...కమిటీ సభ్యులు శాఖలవారీగా సన్నద్ధత, ఏర్పాట్ల పురోగతిని ప్రత్యేకంగా సమీక్షించి అధికారులకు దిశానిర్దేశర చేశారు. అనంతరం కేబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... గోదావరి పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.వేయి కోట్లు కేటాయించిందన్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే టైర్`1 ప్రాంతాలకు ప్రత్యేకంగా స్పెషల్ ఆఫీసర్లను నియమించాలని ఆదేశించారు. అలాగే ముఖ్యమైన ప్రాంతాల్లో... ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్దేశిత గడువులోగా పనులు పూర్తయ్యేలా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు తీసుకోవాలని స్పష్టం చేశారు. అలా అని... నాణ్యతలో రాజీ పడొద్దని, పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు సంబంధిత అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని స్పష్టం చేశారు. వర్క్ ప్రోగ్రెస్ ను రోజువారీగా తెలుసుకునేలా ప్రత్యేక డ్యాష్‌బోర్డును అందుబాటులోకి తేవాలని దేవాదాయ శాఖ అధికారులకు సూచించారు. అన్ని శాఖలు సమష్టిగా పని చేస్తేనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పుష్కరాలు విజయవంతం అవుతాయన్నారు. శాఖల మధ్య సమన్వయం లోపం తలెత్తకుండా సంబంధిత ఉన్నతాధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలన్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు రవాణా



పరంగా ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రతి రోడ్డును అనుసంధానించాలన్నారు. ఎక్కడైనా రోడ్ల కనెక్టివిటీ మిస్ అయితే వెంటనే గుర్తించి, లోకల్ ఫండ్స్ నుంచి పనులు చేపట్టాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా ఉన్నతాధికారులు, పండితులను పుష్కర ఏర్పాట్లలో తప్పనిసరిగా భాగస్వామ్యం చేయాలన్నారు. భక్తులకు సేవలు అందించేందుకు ముందుకొచ్చే స్వచ్ఛంద, ప్రైవేట్ సంస్థలను ముందుగానే గుర్తించాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. కేబినేట్ సబ్ కమిటీ సభ్యుల సలహాలు, సూచనలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుని... అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. పుష్కర ఏర్పాట్లలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.



# చిన్నారులపై సోషల్ మీడియా ప్రభావం

## 10వ తరగతి వచ్చే వరకు తగ్గుతున్న ప్రతిభ

**చిన్నారులకు సోషల్ మీడియా అలవాటైతే చదువుల్లో రాణించలేరు.. అధ్యయనంలో వెల్లడి.. సోషల్ మీడియా వినియోగం పిల్లల్లో రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, చిన్న వయసులోనే సోషల్ మీడియాకు పరిచయం చేయడం వారి చదువుపై, ఏకాగ్రతపై, మెదడు అభివృద్ధిపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే అంశంపై తాజాగా ఒక అధ్యయనం ఆసక్తికర విషయాలను వెల్లడించింది.**

సోషల్ మీడియా వినియోగం పిల్లల్లో రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, చిన్న వయసులోనే సోషల్ మీడియాకు పరిచయం చేయడం వారి చదువుపై, ఏకాగ్రతపై, మెదడు అభివృద్ధిపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే అంశంపై తాజాగా ఒక అధ్యయనం ఆసక్తికర విషయాలను వెల్లడించింది. మధ్యపాఠశాల వయసులోనే సోషల్ మీడియా ఖాతాలు ప్రారంభించిన పిల్లల్లో గణితం, భాషా నైపుణ్యాలకు సంబంధించిన పరీక్షల్లో పనితీరు తగ్గినట్లు పరిశోధకులు గుర్తించారు. ఈ ప్రభావం ఉన్నత తరగతులకు వెళ్లే కొద్దీ మరింత స్పష్టంగా కనిపించినట్లు అధ్యయనం పేర్కొంది. ఈ అధ్యయనంలో 5వేల మందికి పైగా విద్యార్థుల డేటాను పరిశీలించారు. 7 నుంచి 16 ఏళ్ల వయసు వరకు వారి విద్యా ప్రగతిని పర్యవేక్షించి, సోషల్ మీడియా ఖాతాలు ప్రారంభించిన సమయం, గణితం, భాషా నైపుణ్యాలకు సంబంధించిన ప్రామాణిక పరీక్షల ఫలితాలను పోల్చారు. 83 శాతానికి పైగా విద్యార్థులు 9వ తరగతికి చేరుకునేలోపే, అంటే సుమారు 14 ఏళ్లలోపు, తొలిసారిగా సోషల్ మీడియా ఖాతాలను సృష్టించినట్లు గుర్తించారు.

6వ తరగతిలో, అంటే సుమారు 11–12 ఏళ్ల వయసులో సోషల్ మీడియా ఖాతాలు ప్రారంభించిన విద్యార్థులు 9వ తరగతి లేదా ఆ తర్వాత సోషల్ మీడియాలోకి వచ్చిన వారితో పోలిస్తే 10వ తరగతికి చేరుకునే సమయానికి మాతృభాషా నైపుణ్యాల్లో 0.22 స్టాండర్డ్ డివియేషన్లు, గణితంలో 0.27 స్టాండర్డ్ డివియేషన్లు తక్కువ స్కోర్లు సాధించినట్లు అధ్యయనం వెల్లడించింది. అలాగే చిన్న వయసులోనే సోషల్ మీడియాకు అలవాటు పడిన విద్యార్థులు సెకండరీ పాఠశాలలో ఒక తరగతిని మళ్లీ చదివే అవకాశం ఎక్కువగా ఉండడంతోపాటు, అత్యుత్తమ మార్కులు సాధించే అవకాశాలు కూడా తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. అయితే ఇంగ్లిష్‌ను విదేశీ భాషగా నేర్చుకునే విషయంలో మాత్రం పెద్దగా ప్రతికూల ప్రభావం కనిపించలేదు. దీనికి కారణం డిజిటల్ కంటెంట్‌లో ఇంగ్లిష్ విస్తృతంగా ఉండటమేనని అధ్యయనం సూచించింది. అయితే బీజగణితం, క్లిష్టమైన పఠన అవగాహన వంటి ఎక్కువ ఏకాగ్రత, తార్కిక ఆలోచన అవసరమయ్యే ప్రాథమిక విద్యా నైపుణ్యాలపై ప్రభావం ఎక్కువగా కనిపించింది. చిన్న వయసులో సోషల్ మీడియా వినియోగం చదువుపై ఎందుకు ప్రభావం చూపుతుందనే దానికి పిల్లల మెదడు అభివృద్ధి ఒక ముఖ్యమైన కారణంగా పరిశోధకులు పేర్కొన్నారు. 11–12 ఏళ్ల వయసులో మెదడులోని ఏకాగ్రత, స్వీయ నియంత్రణ, నిర్ణయ సామర్థ్యాలకు సంబంధించిన భాగాలు ఇంకా పూర్తిగా అభివృద్ధి చెందుతున్న దశలో ఉంటాయి. ఈ సమయంలో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు అందించే వేగవంతమైన కంటెంట్, నిరంతరం మారే వీడియోలు, నోటిఫికేషన్లు పిల్లలను తరచూ ఒక పని నుంచి మరో పనికి మారేలా చేస్తాయి. దీంతో గణిత సమస్యలను పరిష్కరించడం లేదా ఎక్కువ సమయం తీసుకునే పాఠ్యాంశాలను చదవడం వంటి పనులపై దీర్ఘకాలిక ఏకాగ్రత తగ్గే అవకాశం ఉంటుంది.

**మెదడుపై అదనపు భారం..**

అలాగే, క్లిష్టమైన విషయాలను నేర్చుకునే సమయంలో మెదడు తాత్కాలిక జ్ఞాపకశక్తిలోని సమాచారాన్ని దీర్ఘకాలిక జ్ఞాపకాల్లోకి మార్చుకోవాల్సి ఉంటుంది. కానీ తరచూ వచ్చే నోటిఫికేషన్లు, వేగంగా మారే సోషల్ మీడియా కంటెంట్ మెదడుపై అదనపు సమాచార భారాన్ని కలిగిస్తుందని అధ్యయనం పేర్కొంది. ఫలితంగా విద్యార్థులు నేర్చుకున్న విషయాలను లోతుగా అర్థం చేసుకోవడం, గుర్తుంచుకోవడం కష్టమయ్యే అవకాశం ఉంటుంది. స్మార్ట్‌ఫోన్ దగ్గరలో ఉండటం కూడా పిల్లల ఏకాగ్రతను ప్రభావితం చేస్తుందని పరిశోధనలో వెల్లడైంది. ఫోన్‌లో ఎలాంటి నోటిఫికేషన్ రాకపోయినా, దాన్ని పట్టించుకోకుండా ఉండేందుకు మెదడు కొంత మానసిక శక్తిని వినియోగిస్తుంది. ఈ కారణంగా గణితంలో పనితీరు తగ్గడంలో స్మార్ట్‌ఫోన్‌ల విస్తృత వినియోగం 47 శాతం వరకు కీలకపాత్ర పోషించినట్లు అధ్యయనం పేర్కొంది. రాత్రివేళల్లో సోషల్ మీడియా వినియోగం మరో సమస్యగా మారుతోంది. నిద్రకు ముందు ఎక్కువసేపు ఫోన్ చూడటం వల్ల నిద్ర నాణ్యత దెబ్బతింటోంది. ముఖ్యంగా పిల్లలు, టీనేజర్లు తగినంత నిద్రపోకపోతే పగటిపూట నేర్చుకున్న విషయాలను జ్ఞాపకంలో నిలుపుకోవడంపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. నిద్ర సమయంలోనే మెదడు నేర్చుకున్న సమాచారాన్ని క్రమబద్ధీకరించి జ్ఞాపకాల్లో స్థిరపరుస్తుంది.

# రామగిరి ఖిల్లాలో శ్రావణ సందడి!



## శ్రావణ మాసంతో పెరగనున్న పర్యాటకుల సందడి..ప్రకృతి అందాలు, ప్రాచీన కట్టడాలతో కనువిందు

### కాకతీయుల శిల్పకళకు సజీవ సాక్ష్యం.. రామాయణంతో ముడిపడిన ఆధ్యాత్మిక విశిష్టత

### నిర్లక్ష్యానికి గురవుతున్న చారిత్రక సంపద.. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని స్థానికుల డిమాండ్

**పెద్దపల్లి (కమాన్‌పూర్), ఆగస్టు 14 (నినాదం): చరిత్రకు నిలువెత్తు సాక్ష్యం.. కాకతీయుల శిల్పకళకు అద్భుత నిదర్శనం.. ప్రకృతి రమణీయతకు చిరునామా.. ఆధ్యాత్మిక విశిష్టతకు ప్రతీక.. ఇదే రామగిరి ఖిల్లా. శతాబ్దాల చరిత్రను తనలో దాచుకున్న ఈ చారిత్రక దుర్గం శ్రావణ మాసం ప్రారంభంతో సందర్శకులతో కళకళలాడుతోంది. వర్షాలతో కొండంతా పచ్చదనం పరుచుకోవడం, సెలయేటి గలగలలు, పురాతన కట్టడాలు, శిల్పాలు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రత్నపూర్–బేగంపేట పరిధిలో విస్తరించిన రామగిరి ఖిల్లా చారిత్రకంగా, పౌరాణికంగా ప్రత్యేక గుర్తింపు పొందింది. ప్రకృతి అందాలను ఆస్వాదించడంతోపాటు ప్రాచీన కళా వైభవాన్ని తిలకించేందుకు శ్రావణ మాసంలో వివిధ ప్రాంతాల నుంచి సందర్శకులు తరలివస్తున్నారు.**



### శాతవాహనుల నుంచి నైజాం వరకు.. సుదీర్ఘ చరిత్ర

రామగిరి దుర్గానికి క్రీస్తుశకం తొలి శతాబ్దం నుంచే చారిత్రక నేపథ్యం ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయని చరిత్రకారులు పేర్కొంటున్నారు. గౌతమీపుత్ర శాతకర్ణి, పులోమావి పాలనకు సంబంధించిన ఆనవాళ్లు సమీపంలోని పెద్దబొంకూర్, గుంజపడుగు ప్రాంతాల్లో జరిగిన పురావస్తు తవ్వకాల్లో వెలుగుచూశాయి.

కాలక్రమంలో వివిధ రాజవంశాల పాలనలో దుర్గం అభివృద్ధి చెందింది. కాకతీయుల కాలంలో రామగిరి ఖిల్లాకు ప్రత్యేక ప్రాధాన్యం లభించింది. అనంతరం బహమనీ సుల్తానులు, రెడ్డి రాజులు, మొగలాయిలు, గోల్కొండ పాలకులు, నైజాం పాలకుల ఆధీనంలోకి వెళ్లినట్లు చారిత్రక ఆధారాలు సూచిస్తున్నాయి.

ఒకప్పుడు దుర్గంపై పెద్ద సంఖ్యలో ఫిరంగులు, తోపులు ఉండేవని చెబుతారు. కాలగమనంలో వాటిలో చాలా కనుమరుగయ్యాయి. ప్రస్తుతం ఒక ఫిరంగి మాత్రమే మిగిలి ఉండటం నాటి సైనిక వైభవానికి గుర్తుగా నిలిచింది.



### శిల్పకళకు నిలువెత్తు నిదర్శనం

కాకతీయుల కాలంలో నిర్మించిన రాతి కట్టడాలు, శిల్పాలు రామగిరి ఖిల్లా ప్రత్యేకతను చాటుతున్నాయి. రాతిపై చెక్కిన సుందరమైన ఆకృతులు, నిర్మాణ శైలి అప్పటి శిల్పుల నైపుణ్యాన్ని కళ్లకు కడుతున్నాయి. ప్రకృతి ఒడిలో విస్తరించిన ఈ పురాతన కట్టడాలు సందర్శకులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి.

### సంగీత, నృత్య కళలకు ఆనవాళ్లు

రాజుల పాలనలో రామగిరి దుర్గం చుట్టూ అనేక వాడలు ఏర్పడినట్లు స్థానిక చరిత్ర చెబుతోంది. సంగీత, నృత్య కళాకారులు నివసించిన ప్రాంతాన్ని 'భోగం వాడ'గా పిలిచేవారని, కాలక్రమంలో అదే 'భోగంపేట'గా మారిందని స్థానికులు చెబుతున్నారు.రామగిరి పరిసర గ్రామాల పేర్ల వెనుక కూడా నాటి చరిత్ర ఆనవాళ్లు కనిపిస్తాయి. రత్నాల వ్యాపారం జరిగిన ప్రాంతం 'రత్నపూర్', బేగంల నివాస ప్రాంతం 'బేగంపేట', పోతన పేరుతో 'పోతారం', లక్కమాంబ పేరుతో 'లక్కారం', నాగళ్లను నిలిపే ప్రాంతం 'నాగపల్లి'గా పేర్లు ఏర్పడ్డాయని స్థానిక కథనాలు చెబుతున్నాయి.



### శ్రావణంలో ప్రకృతి అందాల విందు

వర్షాకాలంలో రామగిరి ఖిల్లా కొత్త అందాలను సంతరించుకుంటుంది. కొండంతా పచ్చదనం పరుచుకోవడంతో పాటు సెలయేటి ప్రవాహాలు, చల్లని గాలులు సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. శ్రావణ మాసంలో ప్రతి శని, సోమవారాల్లో ఖిల్లాపై ప్రత్యేక సందడి నెలకొంటుంది.ఈ నెల 15వ తేదీ నుంచి సెప్టెంబర్ 12వ తేదీ వరకు శ్రావణ మాస ఉత్సవాలు కొనసాగనున్న నేపథ్యంలో భక్తులు, పర్యాటకుల రాక మరింత పెరిగే అవకాశం ఉంది.

### అరుదైన వనమూలికలకు నిలయం

రామగిరి ఖిల్లా ప్రకృతి సంపదకు కూడా ప్రసిద్ధి. ఇక్కడ 200కు పైగా రకాల వనమూలికలు ఉన్నట్లు ఆయుర్వేద వైద్యులు పేర్కొంటున్నారు. ఔషధ గుణాలున్న మొక్కల కోసం ఆయుర్వేద నిపుణులు ఈ ప్రాంతాన్ని సందర్శిస్తుంటారు. చారిత్రక సంపదతోపాటు సహజ వనరుల పరంగా కూడా రామగిరికి ప్రత్యేక స్థానం ఉంది.

> **ఖిల్లాకు ఇలా చేరుకోవచ్చు**
>
> కరీంనగర్–మంథని ప్రధాన రహదారి నుంచి సుమారు 58 కిలోమీటర్ల దూరంలో రామగిరి ఖిల్లా ఉంది. రామగిరి మండలం బేగంపేట ఎక్స్‌రోడ్డు నుంచి బేగంపేట గ్రామం మీదుగా ఖిల్లాకు చేరుకోవచ్చు. రత్నపూర్ గ్రామం వైపు నుంచి కూడా దుర్గ ప్రాంతానికి వెళ్లే మార్గం ఉంది.

### దుర్గంలో ఎన్నో విశేషాలు

రామగిరి ఖిల్లా అంతర్భాగంలో సాలు కోట, సింహాల కోట, జంగే కోట, ప్రతాపరుద్ర కోట, అశ్వశాల కోట, కొలువుశాల, మొఘల్‌శాల, చరసాల, గజశాల, భజనశాల, సభాస్థలి వంటి అనేక చారిత్రక కట్టడాలు ఉన్నాయి.

అలాగే చక్కెర సీతమ్మ బావి, పసరుబావి, సీతమ్మ కొలను, రహస్య మార్గాలు, సొరంగాలు వంటి నిర్మాణాలు నాటి దుర్గ నిర్మాణ నైపుణ్యాన్ని తెలియజేస్తున్నాయి.

### చరిత్రను వెలుగులోకి తెచ్చిన రచయితలు



రామగిరి ఖిల్లా చరిత్రను ప్రజలకు పరిచయం చేయడంలో పలువురు రచయితలు, చరిత్ర పరిశోధకులు కృషి చేశారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం మంగపేటకు చెందిన యరబాటి బాబురావు, కమాన్‌పూర్ మండలానికి చెందిన మాధవరావు, బలరాందాసులు 'రామగిరి మాహాత్మ్యం' పేరుతో గ్రంథాన్ని రచించినట్లు స్థానికులు చెబుతున్నారు. వీరికి ముందే రామగిరి చరిత్రను వెలికితీసేందుకు ఆర్. బాలప్రసాద్ కృషి చేసినట్లు పేర్కొంటారు.

### అభివృద్ధి మాటలకే పరిమితం

ఇంతటి చారిత్రక, ఆధ్యాత్మిక, ప్రకృతి సంపద ఉన్న రామగిరి ఖిల్లా అభివృద్ధికి మాత్రం నోచుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. పురావస్తు శాఖ, ప్రభుత్వాల నిర్లక్ష్యంతో అనేక పురాతన కట్టడాలు శిథిలావస్థకు చేరుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాతి కట్టడాలు, శిల్పాలు కాలగర్భంలో కలిసిపోకముందే వాటిని పరిరక్షించాలని, ప్రాథమిక సౌకర్యాలు కల్పించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

గతంలో పలువురు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాలు రామగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీలు ఇచ్చినా ఆచరణలో మాత్రం ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని స్థానికులు అంటున్నారు.



### పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దితే.. ప్రాంతానికి మహర్దశ

రామగిరి ఖిల్లాను సమగ్ర పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే చారిత్రక సంపద పరిరక్షణతోపాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. రహదారులు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, సమాచార కేంద్రం, పర్యాటకుల కోసం మౌలిక వసతులు కల్పించడంతో పాటు పురాతన కట్టడాలను శాస్త్రీయ పద్ధతుల్లో పరిరక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

శ్రావణ మాసం సందర్భంగా రామగిరి ఖిల్లా మరోసారి సందర్శకులతో కళకళలాడుతున్న వేళ.. చరిత్రను కాపాడుతూ, ప్రకృతి అందాలను పరిరక్షిస్తూ ఈ ప్రాంతాన్ని శాశ్వత పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే స్థానికుల ఆకాంక్ష.




# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాలతో ముగిశాయి. హర్మ్యూజ్ జలసంధి వద్ద నౌకల దిగ్బంధనం చేపడతామంటూ అమెరికా బెదిరించడం, చమురు ధరలు మళ్లీ పెరగడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఈ క్రమంలోనే సూచీలు రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొని ఈ వారాంతాన్ని నష్టాలతో ముగించాయి. సెన్సెక్స్ ఉదయం 77,903.43 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 78,079.96) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 77,684.37 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 71 పాయింట్లు నష్టపోయి 78,009.25 వద్ద ముగిసింది. నిఫ్టీ 29.85 పాయింట్ల నష్టంతో 24,366 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.43గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఏషియన్ పెయింట్స్, ఇండిగో, ఎన్టీపీసీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎస్‌బీఐ షేర్లు నష్టపోయాయి. భారతీ ఎయిర్‌టెల్, అదానీ పోర్ట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 87 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్స 4355 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# సర్వే పేరుతో హడావుడి.. తర్వాత లేని సడి!?

## చేపల చెరువుల సర్వే చేసి 12 రోజులైనా లెక్క తేలలేదా!?

### ఫారెస్ట్ భూమిలో అనుమతి లేని చెరువుల ఆరోపణలు.. నిర్ధారణపై అధికారుల మౌనరాగం ఎందుకో..

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 14 (నినాదం):** అక్రమ చేపల చెరువుల వ్యవహారంలో అధికారులు చేపట్టిన సర్వేకు 12 రోజులు గడుస్తున్నా.. ఇప్పటి వరకు అసలు ఏం తేల్చారన్నది మాత్రం సడిసప్పుడు లేకుండా ప్రశ్నార్థకంగానే మిగిలింది. సర్వే పూర్తయిందా? ఎంత విస్తీర్ణంలో చెరువులు ఉన్నాయి ? అవి ఫారెస్ట్ భూములా ? చెరువులకు అనుమతులు ఉన్నాయా ? అక్రమంగా చేపల పెంపకం సాగిస్తున్నది ఎవరు ? అనే కీలక ప్రశ్నలకు అధికారుల నుంచి స్పష్టమైన సమాధానం లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. "అక్రమ చేపల చెరువులు తొలగించాలి.. ఫారెస్ట్ భూములను కాపాడాలి" అంటూ నినాదం ఫోకస్ చేసిన అంశం ఇప్పుడు అధికార యంత్రాంగం తీరుపై మరోసారి చర్చకు దారితీస్తోంది. సమస్యను వెలుగులోకి తీసుకొచ్చిన తర్వాత అధికారులు హడావుడిగా సర్వే నిర్వహించినప్పటికీ.. సర్వే అనంతరం ఎలాంటి నిర్ధారణకు వచ్చారో, ఎలాంటి చర్యలు తీసుకున్నారో వెల్లడించకపోవడం విమర్శలకు కారణమవుతోంది.


నినాదం
'ఫారెస్ట్'లో చేపల చెరువు..!


నినాదం
'చెరువు' పై సర్వే..

**సర్వే జరిగింది...మరి తేల్చింది ఏమిటి?**

లక్ష్మీదేవిపల్లి మండలంలోని సర్వే నంబర్ 122 పరిధిలోని ఫారెస్ట్ భూముల్లో సుమారు 10 నుంచి 20 ఎకరాల మేర అనుమతులు లేకుండా చేపల చెరువులు కొనసాగుతున్నాయనే వాస్తవ కథనాలు ప్రచురమయ్యాయి. ఈ వ్యవహారంపై అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టారు. సర్వే జరిగి 12 రోజులు కావస్తున్నా.. ఇప్పటివరకు అధికారికంగా ఏం గుర్తించారో మాత్రం బయటకు రాలేదు. సర్వేలో చేపల చెరువుల విస్తీర్ణం ఎంతగా నిర్ధారించారు? ఫారెస్ట్ భూమి ఎంత ఆక్రమణకు గురైందని తేల్చారు? చేపల చెరువులు ఎప్పుడు ఏర్పాటు చేశారు ? వాటికి ఎవరు అనుమతులు ఇచ్చారు ? అనుమతులు లేకుంటే ఇప్పటివరకు ఎందుకు కొనసాగుతున్నాయి ? అన్న అంశాలపై స్పష్టత కరువైంది.

**ఫారెస్ట్ భూమి అయితే చర్యలు ఎక్కడ?**

ఫారెస్ట్ భూముల్లో అక్రమంగా చేపల చెరువులు ఏర్పాటు చేసి చేపల పెంపకం కొనసాగిస్తే అది సాధారణ భూ వివాదంగా చూడలేని పరిస్థితి. అటవీ భూమి వినియోగం, ఆక్రమణ, నీటి వనరుల నిర్మాణం వంటి అంశాలు ముడిపడి ఉండటంతో సంబంధిత శాఖలు స్పష్టమైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. అయితే సర్వే పూర్తయిన తర్వాత కూడా అధికారులు ఎలాంటి ప్రకటన చేయకపోవడం, చర్యలపై స్పష్టత ఇవ్వకపోవడం పట్ల స్థానికుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనుమతులు లేకుండా ఇంత భారీ స్థాయిలో చేపల చెరువులు కొనసాగుతున్నాయంటే సంబంధిత అధికారుల పర్యవేక్షణ ఎక్కడ అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కొంతమంది అధికార బలాన్ని ఉపయోగించుకుని ఫారెస్ట్ భూముల్లో చెరువులు కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకవైపు ఫారెస్ట్ భూముల రక్షణ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెబుతుండగా.. మరోవైపు తమ పరిధిలోనే ఇలాంటి అక్రమ కార్యకలాపాలు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు రావడం అధికారుల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

**"గుర్తించి చర్యలు తీసుకుంటాం".. మరి ఆ గుర్తింపు ఏది?**

ఈ వ్యవహారంపై చాతకొండ బీట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్‌ను వివరణ కోరగా.. ఫారెస్ట్ భూముల్లో చేపలు పెడుతున్న వారిని, చెరువులు ఏర్పాటు చేసిన వారిని గుర్తించి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అయితే సర్వే జరిగి 12 రోజులు గడిచిన నేపథ్యంలో.. అధికారులు ఎవరిని గుర్తించారు? ఎంత భూమి ఫారెస్ట్ పరిధిలో ఉందని నిర్ధారించారు? ఎంత విస్తీర్ణంలో చెరువులు ఉన్నట్లు గుర్తించారు? అనే వివరాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది. సమస్య బయటకు వచ్చిన వెంటనే సర్వే చేయడం మాత్రమే కాదు.. ఆ సర్వే ఆధారంగా వాస్తవాలను ప్రజల ముందు ఉంచడం, అక్రమం జరిగితే చర్యలు తీసుకోవడం అధికారుల బాధ్యత. కానీ సర్వే పేరుతో అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి తిరిగి మౌనం వహిస్తే.. "సర్వే కేవలం కంటితుడుపు చర్యేనా?" అనే అనుమానాలు సహజంగానే వ్యక్తమవుతాయి.

> **'నినాదం' ప్రశ్నలకు సమాధానం ఎప్పుడు?**
>
> "అక్రమ చెరువులు ఎక్కడ?... ఫారెస్ట్ భూమి ఎంత?... అనుమతులు ఎవరిచ్చారు?... చెరువులు ఎవరు ఏర్పాటు చేశారు?... ఇన్నాళ్లు అధికారులు ఏం చేశారు?... సర్వేలో ఏం తేలింది?"... అంటూ 'నినాదం' ఫోకస్ చేసిన ప్రశ్నలు ఇప్పుడు అధికారుల ముందున్నాయి. ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వకుండా అధికారులు మౌనం వహించడం అనుమానాలకు మరింత బలం చేకూరుస్తోంది. సర్వే జరిగి 12 రోజులు పూర్తయినా అధికారులు ఎలాంటి నిర్ధారణ ప్రకటించకపోవడం పట్ల స్థానికులు, పర్యావరణవాదులు, అటవీ పరిరక్షణను కోరుకునే వర్గాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ఫారెస్ట్ భూముల పరిరక్షణ విషయంలో అధికారులు ఆలస్యం చేస్తే.. అక్రమ కార్యకలాపాలు మరింత విస్తరించే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా అటవీ శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని సర్వే నివేదికను బహిర్గతం చేయడంతో పాటు.. సర్వేలో తేలిన అంశాల ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. "సర్వే జరిగింది.. 12 రోజులు గడిచాయి.. మరి నిర్ధారణ ఎక్కడ?" అనే ప్రశ్నకు అటవీ శాఖ సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది.

# సీఎం సభకు సర్వం సిద్ధం

- సంగారెడ్డిలో ఏర్పాట్లను పరిశీలించిన జగ్గారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి

**సంగారెడ్డి బ్యూరో, ఆగష్టు 14 (నినాదం):** సంగారెడ్డిలో శనివారం జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభ ఏర్పాట్లు చేస్తున్నట్లు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. సభ ఏర్పాట్లను డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డితో కలిసి ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. సీఎం బహిరంగ సభను లక్ష మంది తో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సభ విజయవంతం కోసం పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామిలతో ప్రతిరోజూ సమీక్షిస్తున్నామని చెప్పారు. సంగారెడ్డి ఐబీ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాజీ ప్రధానమంత్రులు జవహర్‌లాల్ నెహ్రూ, రాజీవ్‌గాంధీల విగ్రహాలను ఆవిష్కరించనున్నారని తెలిపారు. సీఎం సభకు సంగారెడ్డి నియోజకవర్గం నుంచే సుమారు 50వేల మంది హాజరవుతారని జగ్గారెడ్డి పేర్కొన్నారు. గత ప్రభుత్వం అరకొరగా రేషన్ కార్డులు ఇచ్చిందని విమర్శించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టి రాష్ట్రవ్యాప్తంగా కోటి ఐదు లక్షల మందికి అందించనుందని తెలిపారు. సభకు వర్షం వచ్చినా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జర్మన్ షెడ్లు ఏర్పాటు చేస్తున్నామని జగ్గారెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్, నాయకులు కిరణ్ గౌడ్, కూన సంతోష్, షఫీ హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.



## భవితా కేంద్రం విద్యార్థులకు ప్లే మెటీరియల్ పంపిణీ



**కొల్చారం ఆగస్టు 14 (నినాదం ):** కొల్చారం మండలంలోని భవితా కేంద్రంలో విద్యను అభ్యసిస్తున్న ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు సంబంధించిన ఆట వస్తువులను శుక్రవారం పంపిణీ చేశారు. మండల విద్యాధికారి ఉమా రాణి తండ్రి, స్వర్గీయ కే. సాయిలు జ్ఞాపకార్థం, మండల విద్యాధికారి ఉమా రాణి ఆధ్వర్యంలో ఈ ఆట వస్తువులను ను భవితా కేంద్రంలోని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఉమా రాణి మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడంలో ఞాఞ్ఙఅజఊఎ దీుంవస్తూశ్రీుఎ మీఫ్వతీఞుశ్రీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. విద్యార్థుల్లో ఆసక్తి, చురుకుదనం, ఆలోచనా సామర్థ్యం, సృజనాత్మకతను పెంపొందించేందుకు ఈ మెటీరియల్‌ను వినియోగించాలని భవితా కేంద్రం సిబ్బందికి సూచించారు. అందించిన ప్రతి వస్తువును విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా సద్వినియోగం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఉమా రాణి తో పాటు భవితా కేంద్రం సిబ్బంది ఆకాష్, నిఖిత, పాఠశాల సిబ్బంది నారాయణ, మండల కోఆర్డినేటర్ సంపత్ కుమార్ పాల్గొన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల అభ్యసనానికి తోడ్పడే ఈ సేవా కార్యక్రమం పట్ల భవితా కేంద్రం సిబ్బంది, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## కోట్పల్లి ప్రాజెక్టులో ఘనంగా తిరంగా బోట్ ర్యాలీ



**వికారాబాద్, ఆగస్టు 14(నినాదం ):** దేశ ప్రధాని నరేందర్ మోదీ ఇచ్చిన పిలుపు మేరకు చేవెళ్ళ ఎం పి విశ్వేశ్వర్ రెడ్డి శుక్రవారం జిల్లా పరిధిలోని కోట్ పల్లి ప్రాజెక్ట్ లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా తిరంగా బోట్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయంగా ఆయన బోట్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోట్పల్లి ప్రాజెక్టులో దేశభక్తి భావాన్ని చాటుతూ తిరంగా బోట్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను బోట్లపై అలంకరించి, త్రివర్ణ పతాకాలతో బోటింగ్ సిబ్బంది తో కలసి ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోటింగ్ కోఆర్డినేటర్ రాములు ఆధ్వర్యంలో బోటింగ్ సిబ్బంది, జాతీయ సమైక్యత, దేశభక్తి మరియు జాతీయ జెండా గౌరవాన్ని ప్రజల్లో చాటిచెప్పారు. కోట్పల్లి ప్రాజెక్టు అందాలను తిలకిస్తూ నిర్వహించిన ఈ తిరంగా బోట్ ర్యాలీ సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. దేశం కోసం దేశ ఐక్యత కోసం అనే సందేశంతో కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో బోటింగ్ కోఆర్డినేటర్ రాములు బోటింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి తొలిప్రాధాన్యం

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- పారిశుద్ధ్యం నుంచి రోడ్ల వరకు అభివృద్ధి పనులపై దృష్టిపెట్టాలి
- పట్టణాభివృద్ధిపై మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే మల్‌రెడ్డి సమీక్ష



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 14(నినాదం ):** ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యమని... క్షేత్రస్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారు సూచించారు. తొర్రూర్ లోని క్యాంపు కార్యాలయంలో ఆదిభట్ల సర్కిల్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, ఆక్రమణలు, సంక్షేమ పథకాల అమలు తీరు, పనుల పురోగతిపై అధికారులతో ఆయన ఆరా తీశారు. పట్టణాభివృద్ధిపై ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి దిశానిర్దేశం చేశారు. కాలనీల్లో పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణను ప్రభుత్వం నిర్దేశించిన రీతిలో మరింత సమర్థవంతంగా చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలన్న ఆయన... వర్షాకాలం దృష్ట్యా డ్రైనేజీలు, నాలాల పూడికతీతను వేగవంతం చేయాలని చెప్పారు. దెబ్బతిన్న రోడ్లు, గుంతల మరమ్మతులను తక్షణమే పూర్తి చేసి, వీధి దీపాలు పనిచేయని ప్రాంతాల్లో వెంటనే ఏర్పాటు, మరమ్మతులు చేయాలన్నారు. ప్రభుత్వ భూమి కబ్జాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను గడువులోగా పరిష్కరించాలని, అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఆదిభట్ల, తుర్కయంజాల్ జోనల్ డీసీ సత్యనారాయణరెడ్డి, ఇబ్రహీంపట్నం కమిషనర్ సుదర్శన్ , టీపీవోలు, టీపీఎస్ లు, పారిశుద్ధ్య విభాగం ఇన్ స్పెక్టర్ వనజ, వార్డు ఆఫీసర్లు, ఏఈలు, డీఈలు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భౌరంపేట్ బంగారు మైసమ్మ తల్లి బోనాల ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

ఐశ్వర్యాంబిక తపోవనం త్రిశక్తి పీఠం శ్రీ శక్యానంద గిరి స్వామి ఆలయ సందర్శన



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 14 (నినాదం ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ భౌరంపేట్ శ్రీ బంగారు మైసమ్మ తల్లి బోనాల పండుగ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించుటకు ఆలయ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ వేడుకల సందర్భంగా అమ్మవారి ఆలయ ఏర్పాట్లను శుక్రవారం ఐశ్వర్యాంబిక తపోవనం త్రిశక్తి పీఠం శ్రీ శక్యానంద గిరి స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ శక్యానంద గిరి స్వామి మాట్లాడుతూ శనివారం నుంచి జరగనున్న బోనాల ఉత్సవాలను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు సమష్టిగా కలిసి ఘనంగా నిర్వహించాలని కోరారు. అమ్మవారి పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందరూ పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పెద్దలు ఎం. సుభాష్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు ఎం. యాదిరెడ్డి, కమిటీ సభ్యులు ఈ. జంగా రెడ్డి, ఎస్ . రఘువరన్ రెడ్డి, ఎం. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### టిజీ ఎస్‌సీఏఎస్ జాయింట్ డైరెక్టర్ బిఎస్‌డి డివిజన్ డాక్టర్ జయలక్ష్మి ఆకస్మిక తనిఖీ



**వికారాబాద్, ఆగస్టు 14 (నినాదం ):** వికారాబాద్ అనంతగిరి, పరిగి ఐసీటీసీ సెంటర్లలో సేవల పరిశీలన తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (టీజీఎస్ఏఎస్ ) జాయింట్ డైరెక్టర్ బి ఎస్ డి డాక్టర్ జయలక్ష్మి శుక్రవారం వికారాబాద్ జిల్లాలోని పలు ఐసీటీసీ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె వెంట సిపిఎం (దిశ) నరేందర్ కూడా సీ ఎస్ వో రమేష్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ప్రతి సెంటర్‌లోని రికార్డులు, మందుల నిల్వ, సిబ్బంది హాజరు తదితర అంశాలను డాక్టర్ జయలక్ష్మి క్షుణ్ణంగా పరిశీలించారు. హెచ్‌ఐ వి /ఎయిడ్స్ పరీక్షలు, కౌన్సెలింగ్ సేవలు సక్రమంగా అందుతున్నాయా అనే విషయాన్ని రోగులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సిబ్బందిని కూడా సేవలకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ప్రజలకు మరింత మెరుగైన, గోప్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. పరీక్షలు, కౌన్సెలింగ్‌లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ఐసీటీసీ కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరికీ సకాలంలో సేవలు అందించాలని సూచించారు.

## ఘనంగా గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జయంతి

ఉచిత వైద్య శిబిరం, అన్నదానం, రోగులకు పండ్ల పంపిణీ

భారీ సంఖ్యలో పాల్గొన్న జిఎంఆర్, జివిఆర్ యువసేన సభ్యులు





**పటాన్చెరు, ఆగస్టు 14 (నినాదం):** పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పెద్ద కుమారుడు కీర్తిశేషులు గూడెం విష్ణువర్ధన్ రెడ్డి 37వ జయంతి వేడుకలను జిఎంఆర్, జివిఆర్ అభిమానులు, స్నేహితులు ఘనంగా నిర్వహించారు. సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ విష్ణువర్ధన్ రెడ్డి జ్ఞాపకాలను స్మరించుకున్నారు. జయంతి సందర్భంగా పటాన్చెరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జిఎంఆర్ యువ సేన, జివిఆర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 250 మందికి పైగా యువకులు రక్తదానం చేసి తమ మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. రక్తదాన శిబిరాన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆర్‌ఎంఓ శ్రీనివాస్ పర్యవేక్షించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నిరుపేద ప్రజలకు అన్నదానం నిర్వహించారు. బ్లాక్ ఆఫీస్ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు అందించారు. అనంతరం అభిమానులు, సన్నిహితులు, యువ సేన సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ.. గూడెం విష్ణువర్ధన్ రెడ్డి తండ్రికి తగ్గ తనయుడిగా ఎదుగుతున్న క్రమంలో అకాల మరణం చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. ప్రజా సేవ పట్ల ఆయనకున్న ఆసక్తి, స్నేహశీలత, సేవా భావం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. విష్ణువర్ధన్ రెడ్డి ఆశయాలు, ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆయన జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, యాదగిరి యాదవ్, విజయ్ కుమార్, నర్రా బిక్షపతి, రామచంద్రారెడ్డి, పృథ్వీరాజ్, గూడెం సంతోష్ రెడ్డి, గూడెం సందీప్ రెడ్డి, అశోక్, వెంకటేష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువు వ్యాపకం కావాలి



**వికారాబాద్, ఆగస్టు 14(నినాదం ):** పాఠశాలకు వెళుతున్న ప్రతి విద్యార్థికి చదువు వ్యాపాకం కావాలని ఎల్లకొండ సర్పంచ్ కొండల్ యాదవ్ అన్నారు. జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం ఎల్లకొండ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువు విలువ తెలియదని ఈ నేపథ్యంలో నే పిల్లలు మారాం చేస్తూ పాఠాశాలకు భారంగా వెళుతుంటారని అన్నారు. దీంతో ఇతర వ్యాపకాలతో చదువు పై ఇష్టాన్ని తగ్గించి జీవితాలను నాశనం చేసుకునే వారు ఉన్నారని అన్నారు. చదువే వ్యాపకమైన విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించి జీవితాన్ని అన్నికోణాల్లో సుఖమయం చేసుకుంటారని చెప్పారు. విద్యార్థులందరు ఇష్టం తో చదవాలని కోరారు. పాఠశాలలో భేదాభిప్రాయాలు ఉండకూడదని అందరు సమానమేనని సూచించేందుకు ఏర్పాటు చేసిన పద్ధతిలో భాగమే ఏకరూప దుస్తులని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులు అధికంగా ఉండటంతో ప్రభుత్వమే ఈ దుస్తులను ఉచితంగా అందిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కొల్చారంలో హర్ ఘర్ తిరంగా యాత్ర....



**కొల్చారం ఆగస్టు 14 (నినాదం):** భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగ యాత్ర సందర్భంగా జాతీయ జెండాలతో విద్యార్థిని విద్యార్థులతో కలిసి రంగంపేట జడ్పీ హెచ్‌ఎస్ హైస్కూల్ నుండి రంగంపేట పురవీధులు నుంచీ ఘనంగా ర్యాలీని నిర్వహించడం జరిగింది. తిరంగా యాత్ర భారతీయ జనతా పార్టీ కొల్చారం మండల శాఖ అధ్యక్షులు ఘనపూర్ హరీశ్ అధ్వర్యంలోజరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి మండల అధ్యక్షుల వారు మాట్లాడుతూ నేడు విద్యార్థులందరూ త్రివర్ణ పతాక చేతపట్టి రంగంపేట లో విజయవంతంగా ఈ ర్యాలీని జరుపుకోవడం ఎంతో సంతోషకరమైన విషయం ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు చెప్పినట్టు మనం అందరం కులాలకు మతాలకు ప్రాంతాలకు అతీతంగా అందరము ఒకటనే భావన ఈ తిరంగా యాత్ర వల్ల ఏర్పడుతుందని అలాగే మన స్వాతంత్ర సిద్ధించడం కోసం ప్రాణాల అర్పించిన మన నాయకులను స్వతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ ఈ యువత రాబోయే రోజుల్లో భారతదేశాన్ని వికసితభారతంగా ఏర్పాటుకు పోరాడాలని,మన యొక్క ఇంటి పైన కుటుంబ సభ్యులతో జాతీయ జెండాను ఎగురవేసి మన ఐక్యతను తెలియజేయాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొల్చారం మండలం ఎస్సై మోయద్దీన్ రంగంపేట గ్రామ సర్పంచ్ అరిగె స్వర్ణలతవిజయ్ కుమార్ హాజరవ్వడం జరిగింది. ఈ ర్యాలీకి సహకరించిన విద్యార్థినీ విద్యార్థులకు టీచర్లకు, పోలీస్ బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా మండల కన్వీనర్ చిట్టుకుల గిరి , బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు గ్యాన్సింగ్ బీజేపీ జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు యాదగిరి మెదక్ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎంచర్ల శేఖర్ యాదవ్, బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఖలీల్. బీజేపీ ఎస్టి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు శివలాల్, మండల ప్రధాన కార్యదర్శి రవికాంత్ నేత,బీజేపీమండల ఎస్టి మోర్చ అధ్యక్షులు మలావత్ అంజి , బిజెపి మండల ఉపాధ్యక్షులు రవిగౌడ్,వెంకట్, చిన్న ఘనపూర్ శక్తి కేంద్రం ఇంచార్జ్ మల్లేశం బీజేపీ రంగంపేట బూత్ అదక్షుల్లు. పోచందర్. సాయి. ఎనిగండ్ల బూత్ అధ్యక్షులు శ్రీశైలం, చిన్న ఘనపూర్ బూత్ అధ్యక్షులు మహేష్ ముదిరాజ్ , బీజేవైఎం నాయకుల ప్రవీణ్ యాదవ్ , నరేశ్, నాగరాజు అరుణ్. బీజేపీ గిరిజన మోర్చా నాయకులు గోపాల్, శంకర్. బీజేపీ నాయకులు కురుమ మానయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీకి సంగారెడ్డి నుండి శ్రీకారం చుట్టనున్న సీఎం

స్వాగత ఫ్లెక్సీలతో కళకళలాడుతున్న పట్టణం..

సభా ప్రాంగణంలో పూర్తయిన ఏర్పాట్లు

నెహ్రూ, రాజీవ్ గాంధీ విగ్రహాల ఆవిష్కరణకు సర్వం సిద్ధం

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 14 (నినాదం):** ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నేడే సంగారెడ్డి పట్టణంలో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 1.05 కోట్ల కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొననున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో సంగారెడ్డి పట్టణం ముస్తాబైంది. సభా ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. సభా వేదిక, ప్రజలు కూర్చునే ప్రాంతాలు, బారికేడ్లు, పార్కింగ్ తదితర ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేశారు.



**స్వాగత ఫ్లెక్సీలతో సందడి**

ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికేందుకు సంగారెడ్డి పట్టణంలోని ప్రధాన రహదారులు, కూడళ్లు భారీ ఫ్లెక్సీలు, స్వాగత బ్యానర్లు, కటౌట్లతో నిండిపోయాయి. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీలు, నాయకుల కటౌట్లతో సంగారెడ్డి సందడిగా మారింది.

**నెహ్రూ, రాజీవ్ గాంధీ విగ్రహాల ఆవిష్కరణ**

సీఎం పర్యటనలో భాగంగా మాజీ ప్రధానులు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, రాజీవ్ గాంధీ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి కూడా సర్వం సిద్ధమైంది. విగ్రహాలను అలంకరించడంతో పాటు ఆవిష్కరణ ప్రాంగణాన్ని ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలు, నాయకులు, ప్రజాప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

**భారీ భద్రతా ఏర్పాట్లు**

ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సంగారెడ్డి పట్టణంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. సభా ప్రాంగణం పరిసరాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టారు. సీఎం పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు సమన్వయంతో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## డంపింగ్ యార్డును యుద్ధ ప్రాతిపదికన ఎత్తివేయాలి

- పర్యావరణ విషతుల్యం ప్రజల ఆరోగ్యం గాల్లో దీపమేనా?
- డంపింగ్ ప్రాంతంలోని మరణాలన్నీ రాంకీ పాపమే
- డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ షేక్షావలి



**జవహర్‌నగర్ ఆగస్టు 14 (నినాదం):** డంపింగ్ దుర్వాసనతో పర్యావరణం విష తుల్యమవుతూ ప్రజల ఆరోగ్యం గాలిలో దీపంలా మారుతుందని వెంటనే డంపింగ్ యార్డును శాస్త్రీయ పద్ధతిలో యుద్ధ ప్రాతిపదకన ఎత్తివేయాలని లేదంటే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు తప్పవని డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ షేక్షావలి కన్వీనర్ ఉమా మహేష్ డిమాండ్ చేశారు. చెత్త రామ్కి డంపింగ్ యార్డ్ ను శాస్త్రీయ పద్ధతిలో శాశ్వతంగా మూసివేయాలని కోరుతూ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ షేక్షావలి కన్వీనర్ ఉమామహేశుల ఆధ్వర్యంలో శుక్రవారం జవహర్ నగర్ మాజీ ప్రజా ప్రతినిధుల సమక్షంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్షావలి మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ ప్రభావిత ప్రాంతంలో రాంకి యాజమాన్యం నిబంధనల ఉల్లంఘనలతో మరణించిన మరణాలన్నీ అసహజమైన వేనని నష్టపరిహారం చెల్లించాలన్నారు. కలుషిత జలాలతో మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని మృత్యు కూపాలుగా మారిన చెరువులన్నీ శుద్ధి చేయాలని స్పష్టం చేశారు. డంపింగ్ యార్డ్ పోరాట కమిటీ దీనికి వెన్నంటి ఉంటుందని తెలిపారు. మాజీ ప్రజాప్రతినిధుల మద్దతు తెలిపారు. ప్రతి డివిజన్లో కమిటీలు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు శాంతి కోటేష్ గౌడ్, శ్రీనివాస్, లలిత యాదవ్ ,సంగీత రాజశేఖర్ ,వేణు, రవి, బాబు, శ్రీనివాస్, వెంకటేష్, సాయి, నవీన్ శ్రీనివాస్ సుబ్రహ్మణ్యం రాజకుమార్ రాంచందర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### పరిగి పట్టణంలో నూతన ఉడిపి హోటల్‌ను ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**వికారాబాద్, ఆగస్టు 14(నినాదం ):** జిల్లా పరిధిలోని పరిగి పట్టణంలో మిట్టకోడూర్ మాజీ ఎంపీటీసీ జాంగిర్ నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ జమ్ జమ్ ఫ్యామిలీ రెస్టారంట్, నూతన ఉడిపి హోటల్‌ను శుక్రవారం పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (సర్ ) డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం రెస్టారెంట్‌ను పరిశీలించి, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ వ్యాపారంలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. రెస్టారెంట్ యాజమాన్యం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి, ప్రారంభోత్సవానికి విచ్చేసి తమను ప్రోత్సహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు ఇవ్వాలి



**కూకట్ పల్లి, ఆగస్టు 14 (నినాదం) :** సీనియారిటీ ఆధారంగా అర్హులైన జర్నలిస్టులకు ఇల్లు ఇవ్వాలని కూకట్ పల్లి తహసిల్దార్ అశోక్ కుమార్ కు శుక్రవారం జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాస్తవ పరిస్థితులను పరిగణలోకి తీసుకొని క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించి, పారదర్శకంగా నిష్పక్షపాతంగా కేటాయింపులు చేపట్టాలని అందులో కోరారు. ఏ విధమైన రాజకీయ, వ్యక్తిగత ఇతర ప్రభావాలకు తావు లేకుండా అర్హులైన జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కైత్లాపూర్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో ఇప్పటికే తయారు చేసిన జాబితాలో సగానికి పైగా అనర్హులు ఉన్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వారి స్థానంలో అర్హులను చేర్చాలని కోరారు. శఇదే విషయమై సోమవారం జిల్లా కలెక్టర్ కు విన్నవించనున్నట్లు స్పష్టం చేశారు. తహసిల్దార్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ఇండ్ల కేటాయింపు విషయంలో నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హులైన వారికి మాత్రమే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం, సిహెచ్. రామారావు, మండపాక కళ్యాణ్ చక్రవర్తి, దాదె వెంకట్, ఎంఎస్. ఆనందరావు, అంబటి వెంకట్, జంగాల నాగర్జున, బి. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో శ్రావణ శోభ...
### శ్రావణ మాస ప్రాముఖ్యతను చాటిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు




**కరీంనగర్, ఆగస్టు14(నినాదం):** కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని 'శ్రావణ శోభ' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శ్రీగౌరీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని మాసాల్లో శ్రావణ మాసానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. ఈ మాసంలో శ్రీవరలక్ష్మి వ్రతం, నాగుల పంచమి, రాఖీ పౌర్ణమి, శ్రీకృష్ణాష్టమి, శివారాధన, విష్ణు ఆరాధన, గౌరీదేవి పూజ వంటి పర్వదినాలను భక్తిశ్రద్ధలతో నిర్వ హిస్తారని తెలిపారు. పేదలు, బ్రాహ్మణులు, అవసరమైన వారికి దానధర్మాలు చేయడం ద్వారా పుణ్యఫ లాలు పొందవచ్చన్నారు. శ్రావణ మాస ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ముఖ్యంగా నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రాంగణాన్ని పూలు, వివిధ అలంకరణలతో సుందరంగా తీర్చిదిద్దడంతో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు స్కూలు యూనిఫామ్ వితరణ...



**జమ్మికుంట, ఆగస్టు 14 (నినాదం):** కొత్తపల్లి లోని గార్డియన్ స్కూల్ లో చదువు తున్న నిరుపేద విద్యార్థులు ముగ్గురికి మడిపల్లి గ్రామ యువకుడు మహమ్మద్ రియాజ్ శుక్రవారం మూడు వేల రూపాయల విలువ చేసే స్కూల్ యూని ఫామ్ కొనివ్వటం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకూస్ మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో నిరుపేదలకు సహాయం చేయాలని భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలువాలని కోరుతూ రియాజ్ ను అభినందించారు.

### రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో
## విద్యార్థి క్యాబినెట్ ఎన్నికలు
### విద్యార్థులు రూపొందించిన ఈవీఎంలతో పోలింగ్. ఎన్నికలను పరిశీలించిన, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు




**కరీంనగర్, ఆగస్టు14(నినాదం):** భగత్ నగర్‌లోని రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో విద్యార్థి క్యాబినెట్‌లో హెడ్ బాయ్, హెడ్ గర్ల్ పదవులకు ఎన్నికలు నిర్వహించారు. పాఠశాల చరిత్రలో తొలిసారిగా విద్యార్థులు రూపొందిం చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా పోలింగ్ నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు హాజరై ఎన్నికల ప్రక్రియను, పోలింగ్ విధానాన్ని పరిశీలించారు. అనంతరం స్వయంగా ఓటరుగా హెడ్ బాయ్, హెడ్ గర్ల్ అభ్యర్థులకు ఓటు వేశారు. ఈ సందర్భంగా సునీల్ రావు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఎన్నికలు కీలకమని, అవి నిష్పక్షపాతంగా, రహస్యంగా జరగాలని అన్నారు. విద్యార్థి దశ నుంచే ఓటు హక్కు ప్రాముఖ్యత, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఎన్నికల్లో విజయం సాధించే హెడ్ బాయ్, హెడ్ గర్ల్ తమపై ఉంచిన బాధ్యతను అంకితభావంతో నిర్వర్తించాలని, తోటి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ఆదర్శ నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన 'మీ ఓటు, మీ శక్తి.. మన భవిష్యత్తు', 'మంచి రేపటి కోసం ఓటు వేయండి', 'మీ గొంతును వినిపించండి' వంటి నినాదాలు విద్యార్థుల్లో ఓటు హక్కుపై అవగాహన కల్పించాయి. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రోత్సాహకాలు అందిస్తాం పాల ఉత్పత్తిని పెంచండి
### కరీంనగర్ డైరీ చైర్మన్ చెలిమెడ రాజేశ్వరరావు
### శాయంపేటలో పాల సేకరణ భవన ప్రారంభోత్సవం



**జమ్మికుంట, ఆగస్టు 14 (నినాదం):** శాయంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన కరీంనగర్ డెయిరీ పాల సేకరణ కేంద్ర భవనాన్ని శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్ర మానికి కరీంనగర్ డెయిరీ చైర్మన్ డాక్టర్ చెలిమెడ రాజేశ్వర్ రావు ముఖ్య అతిథిగా హాజరై భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శాయంపేట కరీంనగర్ డెయిరీ పాల సేకరణ సంస్థ అధ్యక్షుడు మడికొండ నర్సింగరావు, గ్రామ సర్పంచ్ మడికొండ సురేందర్ రావు, ఉపసర్పంచ్ ఉదయశ్రీ, గ్రామ పాలకవర్గ సభ్యులు ప్రత్యేకంగా పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో స్వచ్ఛమైన నాణ్యమైన పాలను అందిస్తుంది కరీంనగర్ డైరీ మాత్రమే అని వారు పేర్కొన్నారు. పాడి పరిశ్రమను ప్రోత్సహించేందుకు కరీంనగర్ డైరీ రైతులకు అండగా ఉంటుందని ముఖ్యంగా రైతులు గేదెలను పెంచి నాణ్యమైన పాలను ఉత్పత్తి చేయాలని వారికి సూచించారు. ప్రస్తుతం శాయంపేట లో రోజుకు సుమారు 200 లీటర్ల పాలు అందుబాటులోకి వస్తున్నాయని వాటిని కనీసం 1000 లీటర్లకు వచ్చే విధంగా రైతులు చర్యలు చేపట్టాలని మీకు కావాలంటే గేదలు కొనుగోలు చేయడానికి ఆర్థిక చేయూతను అందిస్తామని అంతేకాకుండా ప్రమాదవశాత్తు గేదలు మరణిస్తే ఇన్సూరెన్స్ ద్వారా డబ్బులు వచ్చే విధంగా ఏర్పాటు చేస్తామని వారు సూచించారు. ప్రభుత్వం పాడి పరిశ్రమను ప్రోత్సహించడానికి సిద్ధంగా ఉందని ప్రజలకు నాణ్యమైన పాలు దొరకక నాణ్యతలేని పాలను తాగుతున్నారని కరీంనగర్ డైరీ ద్వారా స్వచ్ఛమైన పాలను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డెయిరీ బోర్డు డైరెక్టర్లు అంతం రమాదేవి, పెద్దిరెడ్డి తిరుపతి రెడ్డి, జమ్మికుంట ఎం సి సి మేనేజర్ ముస్కు అంజిరెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ పొన్నగంటి రాజేందర్, సూపర్‌వైజర్లు పి. మహేందర్, కె. రవీందర్, వెటర్నరీ అసిస్టెంట్ శ్రీకాంత్ తదితరుల పాల్గొన్నారు.

## వీధి వ్యాపారులకు చైర్మన్.. అభయహస్తం
### చిరు వ్యాపారులకు ఆర్థిక భారం కలగకుండా కౌన్సిల్ నిర్ణయం




**జమ్మికుంట, ఆగస్టు 14 (నినాదం):** వీధి వ్యాపారులపై ఆర్థిక భారం పడకుండా కౌన్సిల్లో నిర్ణయం తీసుకొని వారి పాలిట అభయహస్తం అందించారు ప్రశాంత్ కుమార్. వీధి వ్యాపారం చేసే వారికి ఎలాంటి ఆర్థిక భారం పడకుండా యూజర్స్ చార్జీలను గణనీయంగా తగ్గిస్తూ చైర్మన్ ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం ప్రతిరోజు వీధి వ్యాపారం చేసుకునే వారి వద్ద నుండి 11 రూపాయల చొప్పున సంవత్సరానికి ?4,800 యూజర్ చార్జిగా వసూలు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ వీధి వ్యాపారులు చెల్లించే ప్రతి రూపాయికి మున్సిపాలిటీ తరఫున అధికారికా రసీదు అందజేయడం జరుగుతుందని యూజర్ చార్జీల వసూళ్లు పూర్తిగా ఆరదర్శకంగా రసీదుల ద్వారానే నిర్ణయించబడతాయని పేర్కొన్నారు. వీధి వ్యాపారులు మున్సిపాలిటీ అందిస్తున్న పారిశుద్ధ చెత్త సేకరణ ఇతర ప్రజాసేవలకు సహకరిస్తూ సక్రమంగా బిల్లులు చెల్లించడంతోపాటు తమ వ్యాపార ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన కోరారు. వీధి వ్యాపారుల అభివృద్ధి మున్సిపల్ అభివృద్ధిలో భాగస్వామ్యం ఉంటుందని, అందరి సహకారంతో జమ్మికుంట మున్సిపాలిటీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందజేయాలని చైర్మన్ ప్రశాంత్ కుమార్ వెల్లడించారు. అనంతరం వీధి వ్యాపారం చేసుకునే పలువురికి వారు కట్టిన సంవత్సరం బిల్లుకు గాను రసీదును అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి సానిటరీ ఇన్స్పెక్టర్ రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సౌమ్యత్వం.. ప్రత్యర్థులకు అర్థం కాని వ్యూహం

### నిస్వార్థ సేవ నిజాయితీగల పాలన ప్రణవ్ లక్ష్యం
### హుజురాబాద్ గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగిరేలా సంకల్పం
### ప్రజల్లో పెరుగుతున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ ఛార్జి గ్రాఫ్

వన్నె తగ్గని వారసత్వం నుంచి వచ్చిన యువనేత కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్ చార్జి ప్రణవ్ తన తాత వొడితల రాజేశ్వర రావు సేవా మార్గంలో ముందుకెళ్తున్నారు. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా నాయకుడిగా ప్రజల ఆదరాభిమానాలను పొందే ప్రయత్నం చేస్తున్నారు.



అనతి కాలంలోనే జనం మనసులో స్థానం పొందిన యువనేత.. భవిష్యత్తులో తప్పకుండా నాయకుడిగా ఎదుగుతారని, హుజురాబాద్ గడ్డపైన ఎగిరేది కాంగ్రెస్ జెండా నే అని పలువురు కాంగ్రెస్ వాదులు, అభిమానులు పేర్కొంటున్నారు. అవినీతిరహిత నేత గా ప్రజలలో పేరుగాంచిన ప్రణవ్.. కాంట్రవర్సీలకు దూరంగా ప్రజలకు దగ్గరగా ఉంటూ తన సౌమ్యత్వ వైఖరితో ప్రత్యర్థులకు అర్థం కాని వ్యూహంతో ప్రజలకు మరింత దగ్గరవుతూ.. దూసుకు వెళ్తున్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా 'నినాదం' అందిస్తున్న ప్రత్యేక కథనం..

జమ్మికుంట, ఆగస్టు14 (నినాదం)



#### నిస్వార్థ సేవకుడిగా గుర్తింపు

నిస్వార్థ సేవ, నిజాయితీగల పాలన అందించడమే ఆయన లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ నేతలు వెల్లడిస్తున్నారు. హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేసే శక్తి యుక్తి కలిగిన యువ లీడర్ ప్రణవ్ అని, ఆయన నాయకత్వంలో మూడు రంగుల జెండా రెపరెపలాడటం ఖాయమని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. అధిష్టానం ఆశీస్సులతో ప్రణవ్ నిత్యం ప్రజలతో మమేకమవుతూ.. ప్రజలకు అండదండగా నిలుస్తూ ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులలో కొన్నిచోట్ల విభేదాలు ఉన్నప్పటికీ ప్రజలలో ప్రణవ్ పట్ల మమకారం పెరుగుతు న్నది. స్థానిక, మున్సిపల్ ఎన్నికలలో ప్రణవ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ చక్కటి ఫలితాలు సాధించగా, రాబోయే అన్ని ఎన్నికలలో మూడు రంగుల జెండా రెపరెపలాడటం ఖాయం అనే ధీమాను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితులలో సౌమ్యుడిగా, వివాదరహితుడిగానే కాక పనిమంతుడు గాను ప్రణవ్ పేరు సంపాదించుకున్న నేపథ్యంలో ప్రజల హృదయాల్లో నాయకుడిగా చెరగని ముద్రను ఆయన వేసుకుంటున్నారు. భవిష్యత్తులో తప్పకుండా ఆయన నాయకత్వాన్ని ప్రజలు బలపరిచే అవకాశాలు మెండుగా ఉంటాయని పలువురు ఈ సందర్భంగా అభిప్రాయపడుతున్నారు.



## ఖర్గే అవమాన ఘటనపై కాంగ్రెస్ సత్యాగ్రహం
### కరీంనగర్‌లో భారీ పాదయాత్ర.. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌పై కాంగ్రెస్ నేతల నిరసన
### చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం



**కరీంనగర్, ఆగస్టు14(నినాదం):** ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సభా ప్రాంగణాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రసంగించిన అనంతరం గంగాజలంతో శుద్ధి చేశారన్న ఘటనను ఖండిస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సత్యాగ్రహం నిర్వహించారు. కిసాన్‌నగర్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం నుంచి కోర్టు చౌరస్తాలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ పాదయాత్ర చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నేత ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు గడిచినా కుల వివక్ష, అంటరానితనం కొనసాగడం దురదృష్టకరమన్నారు. ఖర్గే ప్రసంగించిన సభా ప్రాంగణాన్ని శుద్ధి చేయడం ఆయనను మాత్రమే కాకుండా దేశంలోని దళిత, బహుజన వర్గాలను అవమానించడమేనని అన్నారు. దళితులు, బహుజనులపై వివక్షను ప్రోత్సహించే చర్యలను ఖండిస్తూ, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మల్లికార్జున ఖర్గేతో పాటు దేశంలోని దళిత, బహుజన వర్గాలకు క్షమాపణ చెప్పాలని కోరారు. బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ చైర్మన్ ఆకుల నర్సయ్య, అర్బన్ బ్యాంకు చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, సత్యప్రసన్న రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్, స్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనకు అందరి సహకారం అవసరం
### కిమ్స్ కళాశాలలో ఈగల్ బృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం




**కరీంనగర్, ఆగస్టు14(నినాదం)** కిమ్స్ కళాశాలలో పోలీస్ ఈగల్ బృందం ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రతినిధులు 'నషా ముక్త్ భారత్ అభియాన్' ద్వారా మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు చేపడుతున్న కార్యక్రమాలను విద్యార్థులకు వివరించారు. మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రభుత్వ శాఖలకే పరిమితం కాదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా అవగాహన కల్పించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ వెంకటరమణ, ఈగల్ బృందం డీఎస్పీ ఉపేందర్, బాలల సహాయవాణి 1098 ప్రాజెక్టు సమన్వయకర్త ఆవుల సంపత్ యాదవ్, కిమ్స్ కళాశాల ఉపాధ్యక్షుడు సాకేత్ రామారావు, మిషన్ వాత్సల్య సిబ్బంది సాదినేని రమేష్, స్వప్న, త్రీ టౌన్ సీఐ తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి నాణ్యతలో రాజీ వద్దు
### ఫిల్టర్ బెడ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్, ఆగస్టు14(నినాదం):** కరీంనగర్ నగరానికి సరఫరా అవుతున్న తాగునీటి నాణ్యతపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మున్సిపల్ అధికారులతో కలిసి ఫిల్టర్ బెడ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నీటి శుద్ధీకరణ, వడపోత, క్లోరినేషన్, నిల్వ ట్యాంకులు, నీటి నాణ్యతతో పాటు సరఫరా విధానాన్ని పరిశీలించారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో రంగుమారిన, మడ్డితో కూడిన నీరు వస్తోం దన్న ఫిర్యాదులపై అధికారులు వివరాలను మేయర్ అడిగి తెలుసుకున్నారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన తాగునీటి విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహిం చబోమని స్పష్టం చేశారు. ఫిల్టర్ బెడ్ నుంచి సరఫరా అయ్యే నీరు నిర్ణీత నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీటి శుద్ధీకరణలో ఉపయోగించే రసాయనాలను నిర్ణీత మోతాదులో వినియోగించాలని, వడపోత పరికరాలను క్రమం తప్పకుండా శుభ్రపరచాలని సూచించారు. సాంకేతిక లోపాలు, నిర్వహణ సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని ఇంజినీరింగ్, నీటి సరఫరా అధికారులను ఆదేశించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి నీటి నమూనాలను సేకరించి తరచూ నాణ్యత పరీక్షలు నిర్వహించాలని, పైప్‌లైన్ లీకేజీలు, కలుషిత నీరు కలిసే అవకాశాలను గుర్తించి మరమ్మతులు చేపట్టాలని సూచించారు. వర్షాకాలంలో నీటి కలుషితానికి అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీటిని అందించడం నగరపాలక సంస్థ ప్రధాన బాధ్యత అని, నీటి నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. తనిఖీలో కార్పొరేటర్లు మాసం గణేష్, ఏపీపీ చంద్ర, గాజా రమ శివరాం, భారీ అపర్ణ జితేందర్, ఎస్ఈ సంపత్ రావు, డీఈ దేవేందర్ రెడ్డి, ఏఈ రఘువర్ధన్ రెడ్డి, ఇంజినీరింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తపాలా ఇంటర్నేషనల్ ట్రాక్డ్ ప్యాకెట్ సేవలను సద్వినియోగం చేసుకోండి
### పోస్ట్ మాస్టర్ యు మహేందర్




**జమ్మికుంట, ఆగస్టు 14 (నినాదం):** రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీలను అతి చౌక ధరకు విదేశాల్లో ఉన్న అన్న దమ్ములకు పంపించుకునే అవకాశం ఉందని పోస్ట్ మాస్టర్ మహేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రజలు అతి చౌక ధరతో విదేశాలలో నివసిస్తున్న తమ బంధువులకు, చిన్న చిన్న పరిశ్రమలు నిర్వహిస్తూ ఈ కామర్స్ ద్వారా విదేశాలకు వస్తువులు పంపే ఎగుమతి దారుల కోసం చిన్న చిన్న పాకెట్లను పార్సెళ్లను పంపేందుకు కోసం ఇంటర్నేషనల్ ట్రాక్డ్ ప్యాకెట్ అనే నూతన సేవలను భారత తపాలా శాఖ ప్రారంభించిందని తెలిపారు. ఇది రెండు కిలోల వరకు బరువు ఉన్న వస్తువులను ఎండ్ - టూ -ఎండ్ ట్రాకింగ్ సేవలతో యూనివర్సల్ పోస్టల్ యూనియన్ లో సభ్యత్వం కలిగిన అమెరికా, కెనడా, న్యూజిలాండ్, బ్రిటన్, జర్మనీ, సింగపూర్, జపాన్, యు ఏ ఈ, సౌదీ అరేబియా లాంటి 192 దేశాలకు రవాణా చేయడానికి వీలు కలదని తెలిపారు. 250 గ్రాముల వరకు బరువున్న ప్యాకెట్ ఖరీదు 560/- పన్నులతో కలిపి 660. ఈ ప్యాకెట్ సేవ ద్వారా రాఖీలు, బట్టలు, పూజ సామాగ్రి, పుట్టిన రోజు, పెళ్లిరోజు బహుమతులు విదేశాల్లో ఉన్న బంధువులకు పంపుకోవచ్చునని పేర్కొన్నారు. 250 గ్రాముల వరకు బరువు కలిగిన పార్సెల్ ఖరీదు 1000. పన్నులతో కలిపి 1180/. ఈ పార్సెల్ సేవ ద్వారా పచ్చళ్ళు, తిను బండారాలు వివిధ రకాల వస్తువులు విదేశాలకు పంపుకోవచ్చు అని తెలిపారు. విదేశాలకు ఈ సేవ ద్వారా పంపే వస్తువులు కనిష్టంగా 7 రోజులు గరిష్టంగా 15 రోజులలోపు చేరుకునే అవకాశం కలదని తెలిపారు.

## హామీల అమలుతో మోదీ ప్రభుత్వం విఫలం
### నీట్ పేపర్ లీకేజీ చెంపపెట్టువ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసిన ఘనత కేం ద్రానిదే
### సిపిఐ రాష్ట్ర కారదర్శివర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి



**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 14 ( నినాదం ):** గత 12 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చడంతో పూర్తిగా విఫలమైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి ఆరోపించారు. జగిత్యాల జిల్లా కేంద్రంతో శుక్రవారం చాడ పర్యటించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించి వెంకట్ రెడ్డి మాట్లాడారు. దేశ వ్యాప్తంగా ఎంతో మంది విద్యార్థులు రాత్రి, పగలు తేడా లేకుండా చదివి రాసిన నీట్ పరీక్ష లీకేజీ కావడంతో ఎంతో మంది విద్యార్థులు మృతి చెందడం కేంద్ర ప్రభుత్వ అసమర్థ పాలనకు చెంపపెట్టు అని మండిపడ్డారు. వ్యవసాయ రంగాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసి లక్షలాది ఎకరాల భూములను కార్పోరేట్ సంస్థలకు మాల్, మార్టు, సూపర్ బజార్ల పేరిట లీజులకు ఇచ్చి రైతు నోట్లో మట్టి కొడుతున్నారన్నారు. తమ హక్కుల కోసం పోరాటం చేసే రైతులపై లాఠీ చార్జీలు, కాల్పులు జరుపుతూ ప్రశ్నించే ప్రతి పక్షాల గొంతుకను నొక్కుతూ బిజెపి ప్రభుత్వం కాలం వెల్లదీస్తుందని ఆరోపించారు. కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్లను అమలులోకి తీసుకవచ్చి దేశ వ్యాప్తంగా కూలీ పనిచేసుకునే కార్మికుల పొట్టన కొట్టేలా ప్రధాని మోడీ వ్యవహరిస్తున్నారన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో ప్రతి పక్ష నాయకుల సమస్యలను లేవనెత్తకుండా కేంద్ర ప్రభుత్వ నాయకులు చర్యలు చేపడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా సేవకులు అసెంబ్లీ, పార్లమెంట్లకు ఎన్నిక కావడంలేదని డబ్బున్న భక్షకులే ఎన్నికై దేశాన్ని దోచుకుం టున్నారన్నారు. దేశ వ్యాప్తంగా 6,256 మంది ప్రజాప్రతినిధులపై క్రిమినల్ కేసులు నమోదు కావడమే దీనికి ఉదాహరణ అని చెప్పవచ్చునన్నారు. నైజాం రాజ్యం అధికారం తొలగిపోవాలని కోరుతూ ఎందరో నాయకులు త్యాగాల పోరాటాల ఫలితంగానే తెలంగాణ ప్రాంతానికి 1948 సెప్టెంబరు 17 న నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని పేర్కొన్నా రు. ప్రజల పక్షాన పోరాడడమే సిపిఐ పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. దేశంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని రానున్న రోజుల్లో మోడీ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతార న్నారు. ఈ సమావేశంలో రాజన్న సిరిసిల్లా జిల్లా సిపిఐ కార్యదర్శి మంద సుదర్శన్, జగిత్యాల జిల్లా సీపీఐ కౌన్సిల్ సభ్యుడు వెన్న మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు మహ్మద్ అక్రమాలిక్ తది తరులు ఉన్నారు.

### పర్యావరణ పరిరక్షణకు
## ఈత చెట్ల పెంపకం
### కమాన్‌పూర్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో మొక్కలు నాటిన సభ్యులు



**కరీంనగర్, ఆగస్టు14(నినాదం):** కరీంనగర్ జిల్లా కమాన్‌పూర్ మండలం కొత్తపల్లి గ్రామంలోని ఎల్లమ్మ ఆలయం వద్ద గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ఈత చెట్లను నాటారు. పర్యావరణ పరిరక్షణతో పాటు గౌడ కులవృత్తికి ఉప యోగపడే ఈత చెట్లను విరివిగా పెంచాలని ఈ సందర్భంగా పలువురు సూచించారు. కార్యక్రమానికి ఎక్సైజ్ సీఐ విజయ్ భాస్కర్, ఎస్సై నరేష్, సిబ్బంది హాజరై మొక్కలు నాటారు. గ్రామ సర్పంచ్ మానస ప్రవీణ్, ఉపసర్పంచ్ ఆరె నరేష్, మండల అధ్యక్షుడు పంజాల స్వామి గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పంజాల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ ఆరె అనిల్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. గౌడ సంఘం అధ్యక్షుడు బండిపెల్లి తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షుడు పంజాల వేణు గౌడ్‌తో పాటు సంఘం డైరెక్టర్లు, సభ్యులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ ఐటీఐ అభివృద్ధికి రూ.25 కోట్లు మంజూరు

- ములుగు రోడ్డులో నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన సీఎం
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హనుమకొండ, ఆగస్టు 14 (నినాదం):** వరంగల్ ములుగు రోడ్డులోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల నూతన భవన నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం రూ.25 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, గత 50 సంవత్సరాలుగా వేలాది మంది విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించిన ఐటీఐకి నూతన భవనం అవసరం ఎంతో ఉందన్నారు. రాబోయే మరో 50 సంవత్సరాల పాటు విద్యార్థులకు మెరుగైన సాంకేతిక విద్య, శిక్షణ అందించేలా రూ.25 కోట్లు మంజూరు చేయడం గొప్ప నిర్ణయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఐటీఐ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని తాను నాలుగు నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశానని అందుకు సీఎం సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.25 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే నాయిని ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. వరంగల్‌లో నిరుద్యోగ యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించాలంటే పరిశ్రమలు, రైల్వేలు, ఇతర సంస్థల్లో అవసరమైన నైపుణ్యాలకు అనుగుణంగా శిక్షణ అందించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రత్యేకంగా రైల్వే రంగంలో భవిష్యత్‌లో వచ్చే ఉద్యోగ అవకాశాలను గుర్తించి, వాటికి అవసరమైన స్కిల్స్‌ను ఐటీఐలోనే అందించే విధంగా ప్రణాళిక రూపొందించాలని కళాశాల యాజమాన్యానికి సూచించారు. నోటిఫికేషన్లు వచ్చిన సమయంలో స్థానిక యువతకు అవసరమైన అర్హత, నైపుణ్యం ఉండేలా ముందుగానే శిక్షణ అందించాలన్నారు. ఐటీఐతో పాటు పాలిటెక్నిక్ కళాశాలలను కూడా ఆధునిక సాంకేతిక విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని నాయిని తెలిపారు. విద్యార్థులకు పరిశ్రమలకు అవసరమైన ఆధునిక నైపుణ్యాలను అందించి, చదువు పూర్తయ్యే నాటికే ఉద్యోగానికి అవసరమైన శిక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్, మెడికల్ హబ్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, ఎయిర్‌పోర్ట్, రింగ్ రోడ్, మాస్టర్ ప్లాన్ వంటి కీలక అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఐటీఐలో గతంలో చదివి శిక్షణ పొందిన సుమారు 50 వేల మంది పూర్వ విద్యార్థుల వివరాలను సేకరించి వారితో అనుసంధానం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో, వివిధ సంస్థల్లో ఉద్యోగాలు చేస్తున్న పూర్వ విద్యార్థులను సంప్రదించి కళాశాల అభివృద్ధికి వారి సహకారం తీసుకోవాలని కోరారు. కళాశాల ప్రాంగణాన్ని మరింత పచ్చదనంతో తీర్చిదిద్దాలని, ఖాళీ ప్రదేశాలను గ్రీన్ ఏరియాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన అభివృద్ధి పనుల కోసం సంబంధిత శాఖలు, కార్పొరేషన్ అధికారులతో సమన్వయం చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం తాత్కాలిక హామీలకే పరిమితం కాకుండా విద్య, ఉపాధి, మౌలిక వసతులు, ప్రజలకు శాశ్వత ప్రయోజనం కలిగించే అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెడుతోందని ఎమ్మెల్యే నాయిని అన్నారు. ఐటీఐ నూతన భవన నిర్మాణానికి రూ.25 కోట్లు మంజూరు చేయడం కూడా అదే దిశలో తీసుకున్న కీలక నిర్ణయమని పేర్కొన్నారు.

వరంగల్ యువతకు నాణ్యమైన సాంకేతిక విద్య, నైపుణ్య శిక్షణ అందించి, స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఐటీఐని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు అకాడమీ ఛైర్మన్ ప్రొఫెసర్ వెంకట నారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మాజీ కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి సురేందర్, జక్కుల రవీందర్, బోడ డిన్న, డివిజన్ అధ్యక్షులు సంగీత్ నాయకులు అంబేద్కర్ రాజు, గోల్కొండ సాంబయ్య, సృజన్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వవుంచిన 5 క్వింటాల పిడిఎస్ బియ్యం పట్టివేత

ఒకరు అరెస్ట్



**భూపాలపల్లి, ఆగస్ట్ 14 (నినాదం) :** భూపాలపల్లి జిల్లా ఘనపురం మండల పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని సీసీఎస్ పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు జిల్లా పోలీస్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. వివరాల్లోకి వెళ్తే...విశ్వసనీయ సమాచారం మేరకు సీసీఎస్ పోలీసులు చేపట్టిన తనిఖీల్లో రవినగర్‌కు చెందిన తుర్పాటి రాజశేఖర్ వయస్సు 30 అక్రమంగా బియ్యాన్ని నిల్వ ఉంచినట్లు గుర్తించారు. ఆయన వద్ద నుంచి సుమారు 5 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యంతో పాటు నిందితుడు రాజశేఖర్‌ను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం ఘనపురం పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ద్వారా పేదలకు అందే రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసినా, రవాణా చేసినా లేదా విక్రయాలకు పాల్పడినా చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు.

## మాజీ కౌన్సిలర్ మృతి పట్ల మాజీ మంత్రి దిగ్భ్రాంతి



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 14 (నినాదం):** వనపర్తి పట్టణంలో మాజీ కౌన్సిలర్ బండారు కృష్ణ సతీమణి మాజీ కౌన్సిలర్ బండారు సుజాత శుక్రవారం ఆకస్మికంగా మృతి పట్ల మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిత్యం స్వార్థం వీడి ప్రజాసేవకు, పార్టీ కార్యక్రమాలకు అంకితం అయిన బండారు సుజాత ఆకస్మికంగా గుండె పోటుకు గురై మరణించడం నన్ను తీవ్రంగా కలచివేస్తుందని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సంతాపం తెలిపారు. బండారు కృష్ణ, సుజాత ప్రజాసేవకు అంకితమైన విధానం భావితరాలకు ఆదర్శంగా నిలిచేవిధంగా ఉన్నదని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, విష్ణు సాగర్, జోహెబ్ హుస్సేన్, డానియల్, ఇమ్రాన్ అలీ, చిట్యాల రాము, ఖాదర్, మహేష్, సంతోష్, రాము ఉన్నారు

## ఎంసీసీ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ జెర్సీల ఆవిష్కరణ



**చింతపల్లి, ఆగస్టు 14 (నినాదం):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంసీసీ క్రికెట్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనే నాలుగు జట్ల జెర్సీలను కర్మన్‌ఘాట్ ధాన్యాంజనేయ స్వామి ఆలయ మాజీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నల్ల రఘుమారెడ్డి మాట్లాడుతూ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు స్నేహభావం, ఐక్యతను పెంపొందించేందుకు ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీసీ క్రికెట్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మోర వెంకటరమణ, ఉపాధ్యక్షులు ఎండి. జాఫర్, ప్రధాన కార్యదర్శి గోవిందు ప్రసాద్, సహాయ కార్యదర్శి గోవిందు శివ, శ్రీ వెంకటేశ్వర స్టీల్స్ టీమ్ ఫ్రాంచైజ్ గునుకుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల వేతనాలు తగ్గిస్తే భూపాలపల్లి మున్సిపాలిటీ స్తంభిస్తుంది

- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి
- పాత పద్ధతిలోనే పూర్తి వేతనాలు చెల్లించాలని డిమాండ్



**భూపాలపల్లి, ఆగస్ట్ 14 ( నినాదం):** భూపాలపల్లి మున్సిపాలిటీలో పనిచేస్తున్న 152 మంది పారిశుద్ధ్య కార్మికుల వేతనాలను తగ్గించే చర్యలను బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి తీవ్రంగా ఖండించారు. కార్మికులకు పాత పద్ధతిలోనే పూర్తి వేతనాలు చెల్లించాలని, ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ..

**కౌన్సిల్ తీర్మానాన్ని గౌరవించాలి**

జిఓ నెం. 69 ప్రకారం వేతనాలు తగ్గించాలని హైదరాబాద్ నుంచి ఆదేశాలు వచ్చినప్పటికీ, కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పాత పద్ధతిలోనే జీతాలు చెల్లించాలని మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానం చేసిందని గుర్తుచేశారు. కౌన్సిల్ తీర్మానాన్ని పక్కనబెట్టి ఉన్నతాధికారుల ఆదేశాల నెపంతో వేతనాలు కోత విధిస్తామనడం సమంజసం కాదన్నారు.

**కార్మికులపై తీవ్ర ఆర్థిక భారం**

జీతాల్లో రూ. 1,000 నుండి రూ. 4,900 వరకు కోత విధిస్తే కార్మికుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర ధరలు, విద్యుత్ ఛార్జీలు పెరుగుతున్న కాలంలో వేతనాలు పెంచాల్సింది పోయి తగ్గించడం దారుణమన్నారు.

**ఆగస్టు 14 వచ్చినా జీతాల్లేవు**

నెలంతా కష్టపడి పనిచేసిన కార్మికులకు ఈ నెల 14వ తేదీ వచ్చినా జీతాలు చెల్లించకపోవడాన్ని తప్పుపట్టారు.

**తక్షణ చర్యలకు డిమాండ్**

మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కౌన్సిల్ తీర్మానానికి ర్యాటిఫికేషన్ తీసుకురావాలి. 152 మంది కార్మికులకు పాత పద్ధతిలోనే పూర్తి వేతనాలు విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం ఉన్న నేపథ్యంలో, సాయంత్రంలోగా కార్మికుల వేతనాల సమస్యను పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. లేనిపక్షంలో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా వంటి అత్యవసర సేవలు నిలిచిపోతాయని, కార్మికులకు అండగా నిలిచి భూపాలపల్లి మున్సిపాలిటీని స్తంభింపజేసేలా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీకి తగిన ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి ప్రతినిధి, ఆగష్టు14(నినాదం):** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జిల్లాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో పివిసి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీపై రెవెన్యూ, పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1,39,116 పివిసి స్మార్ట్ కార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులు అందేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ప్రణాళికతో పంపిణీ చేపట్టాలని సూచించారు. జిల్లా స్థాయిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస రెడ్డి, శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించనున్నారని తెలిపారు. ప్రారంభం అనంతరం అన్ని మండలాలలో పంపిణీ ప్రక్రియ చేపట్టాలని లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రక్రియను పూర్తి చేయాలని పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. 15న ఐడిఓసి కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అవయవ దానంతో.. మరొకరికి కొత్త జీవితం

సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 14 (నినాదం):** మనం మరణం తర్వాత లేదా బ్రతికుండగానే అవసరమైన వారికి అవయవాలు దానం చేయడం మరొకరికి కొత్త జీవితాన్ని ఇస్తుందని సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ప్రపంచ అవయవ దాన దినోత్సవాన్ని తెలంగాణ అవయవ దాన సంఘం రాష్ట్ర నాయకుడు ఆదామ్ రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ గుండె, కిడ్నీ, కాలేయం, కళ్ళు, ఊపిరితిత్తులు వంటి అవయవాలు దానం చేయవచ్చని, మనం బ్రతికుండగానే రక్తదానం చేస్తే ఒక ప్రాణం కాపాడినట్లని, అవయవ దానం చేస్తే 8 మంది ప్రాణాలు కాపాడినట్లని చెప్పారు. మెదడు చనిపోయిన తర్వాత కూడా అవయవాలు 6 నుండి 8 గంటల వరకు పనిచేస్తాయని పేర్కొన్నారు. ఆదం రాజు కుటుంబ సభ్యులు అవయవ దానం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కవి జన జ్వాల, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ షాష, గంధం నాగరాజు, బండారు శ్రీనివాస్, జితేందర్, చిన్న రాములు, కొమ్ము కేశవ్, రాధాకృష్ణ, భగవంతు, గోపాలకృష్ణ, వెంకటేష్ పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా -- ప్రతి ఇంటా జాతీయ జెండా




**మిర్యాలగూడ ఆగస్టు 14( నినాదం):** ప్రతి ఇంత జాతీయ జెండా ఎగరాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రావు పద్మ అన్నారు శుక్రవారం భారతీయ జనతా పార్టీ మిర్యాలగూడ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ ఫ్లై ఓవర్ నుండి రౌండ్ చౌరస్తా వరకు పట్టణ ప్రజలు విద్యార్థిని విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ వ దేశ సమగ్రతకు సార్వభౌమాధికారానికి హాని పెట్టాలని కానీ విదేశీ సొమ్ముతో ఈ దేశం లో అరాచకం చేయాలని చూసే విచ్చిన్న శక్తులు ఎవరైనా సరే వారికి భారత ప్రభుత్వం ఈ దేశ యువత సరైన బుద్ధి చెబుతారని అన్నారు కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు బసవరాజు లక్ష్మి నరసయ్య . బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు గోలి మధుసూదన్ రెడ్డి . నల్గొండ జిల్లా ఇన్చార్జ్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మైల నరసింహ, మిర్యాలగూడ వన్ టౌన్ టూ టౌన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బంటుగిరి పెద్దబోయిన వెంకటేశ్వర్లు కొంగరి వెంకటరమణ మూల రాజిరెడ్డి శ్రీకాంత్ సీనియర్ నాయకులు బంటు సైదులు రేపాల పురుషోత్తం రెడ్డి ఎడ్ల రమేష్ తుమ్మలపల్లి హనుమంత్ రెడ్డి కన్మంత్ రెడ్డి అశోక్ రెడ్డి కొండేటి సరిత చిలుకూరి రమాదేవి శ్యామ్మ,న్సిపల్ ఫ్లోర్ లీడర్ వెలుగు ఇందిరా నాగరాజ్ చిల్లంచర్ల అభి బంటు యాదగిరి గోనె కవిత రెడ్డి మండల సోములు మంద శివ మోదల అశోక్ మునగాల శివ చిలుకూరి వెంకటేశ్వర్లు శశి పాల్గొన్నారు.

## పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యకరమైన విద్య

ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ధాంసింగ్



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 14 (నినాదం):** మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యకరమైన విద్య, ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పవచ్చని ఎన్ఎస్ఎస్ యూనిట్-4 ప్రోగ్రాం ఆఫీసర్ ధాంసింగ్ అన్నారు. వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో- ఎడ్) లో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి వాలంటీర్లచే పిచ్చి మొక్కలు, కంప చెట్లను తొలగించడంతోపాటు చెత్తా, చెదారం లేకుండా శుభ్రపరచడం జరిగిందన్నారు. కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే విషసర్పాల బారిన పడకుండా ఉండవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ స్వప్న, కిరణ్ సింగ్, రమేష్ పాల్గొన్నారు.

## ఆగస్టు 31 వరకు ఇంటర్ అడ్మీషన్ల గడువు పెంపు

ఆదేశాలు జారీ చేసిన ఇంటర్‌బోర్డు




**హనుమకొండ, ఆగస్టు 14, (నినాదం):** ఈ నెల 31 వరకు ఇంటర్ అడ్మీషన్ల గడువు పెంచినట్లు ఇంటర్ బోర్డు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు వరంగల్ జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో పేర్కొంటూ ఇంటర్ బోర్డు నిర్దేశించిన గడువు ప్రకారం అడ్మీషన్లు ఆగస్టు 15 వ తేదీతో ముగిసిందని కానీ ఇంటర్ విద్యార్థుల విద్యార్థుల చేరిక, తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు గడువు తేదీ ఈ నెల 31 వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాళ్లు ఆదేశాలను పాటిస్తూ విద్యార్థుల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని ఆయన సూచించారు. అడ్మీషన్ పొందిన విద్యార్థుల ఫోటో, సంతకం తదితర అన్ని వివరాలను బోర్డ్ వెబ్ సైట్‌లో సమర్పించాలని ఇంటర్ బోర్డ్ ఆదేశించినట్లు శ్రీధర్ సుమన్ తెలియజేశారు.

# ఆలయాల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే నాగరాజు




**హనుమకొండ, ఆగస్టు 14, (నినాదం):** వర్ధన్నపేట నియోజకవర్గంలోని అన్ని ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నానీ వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం కడిపికొండలోని శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయ పునర్నిర్మాణ పనుల కార్యక్రమంలో ఆయన పాల్గొనీ ఆలయంలో జరుగుతున్న మూలవిరాట్ విగ్రహ జీర్ణోదరణ పూజకు హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేనీ శాలువాలతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శివాలయం భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా, గ్రామ ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి కోసం భక్తుల సౌకర్యాలు పెంచడానికి కమిటీ సభ్యులు కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ ప్రెసిడెంట్ కర్ర హరీష్ రెడ్డి, 44వ డివిజన్ ప్రెసిడెంట్ సదానందం యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి మాజీ కార్పొరేటర్ బస్కె శ్రీలేఖ, మాజీ డివిజన్ ప్రెసిడెంట్ సట్ల సదానందం, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సతీష్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ప్రణయ్, మండల పార్టీ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మంద రమేష్, సీనియర్ నాయకులు కోటేశ్వర్, ఎడ్ల రాజమల్ల రెడ్డి, మహిళ నాయకులు నీలం రజిని, ప్రశాంతి, కాయితే కవిత, డివిజన్ సీనియర్ నాయకులు కార్యకర్తలు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు,

# విద్యార్థులు పోటీ పరీక్షలలో ముందుండాలి

జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్



**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 14 (నినాదం):** విద్యార్థులు చదువుతో పాటు ,వివిధ పోటీ పరీక్షల్లో పోటీ పడేలా చదవాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ అన్నారు. శుక్రవారం నల్గొండ లోని బొట్టుగూడ ప్రతీక్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫార్మ్స్ ,నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. 8 వ తరగతి విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 8 వ తరగతి విద్యార్థులు నేషనల్ మీన్ మెరిటోరియస్ స్కాలర్షిప్ (ఎన్.ఎం.ఎం.ఎస్ ) పరీక్షకు హాజరు కావాలని, ఇందుకు కష్టపడి చదవాలని సూచించారు. మెరిటోరియస్ స్కాలర్షిప్ పరీక్ష ఉత్తీర్ణులైతే 8వ తరగతి నుండి ఇంటర్ వరకు ప్రతి సంవత్సరం 12000 రూపాయల ఉపకార వేతనం విద్యార్థులకు వస్తుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సంవత్సరం డిసెంబర్ మొదటి వారంలో ఈ పరీక్ష ఉంటుందని, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1200 మంది విద్యార్థులకు ఈ మెరిటేరియస్ స్కాలర్షిప్ వచ్చే అవకాశం ఉందని, అందువల్ల జిల్లాలోని విద్యార్థులు బాగా చదవాలన్నారు. ఈ పరీక్షకు హాజరు కావడం వల్ల ఇతర పోటీ పరీక్షలకు హాజరయ్యేందుకు మంచి అవకాశమని, దీనిని స్ఫూర్తి గా తీసుకొని ఇతర పోటీ పరీక్షలకు హాజరు కావాలన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యంతో చదువుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, యూనిఫామ్స్, ఐడి కార్డ్స్ జాగ్రత్తగా ఉంచుకోవాలని, నైతిక విలువలు పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతీక్ ఫౌండేషన్ చైర్మన్ గోనా రెడ్డి, ఎంఈఓ అరుంధతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పడాల సురేష్ కుమార్, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు .

# రూ.250 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

- 17న సుల్తానాబాద్‌లో మంత్రుల బహిరంగసభ
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**సుల్తానాబాద్, ఆగస్టు 14 (నినాదం):** పెద్దపల్లి నియోజకవర్గంలో మున్నెన్న డూ లేని విధంగా రూ.250 కోట్లతో చేపట్ట నున్న వివిధ అభి వృద్ధి పనులకు ఈనెల 17న రాష్ట్ర మంత్రులు శం కుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు రా ష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు తెలిపారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ మండల కేంద్రం లోని ప్రభుత్వ జూ నియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న మంత్రుల బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం ప్ర భుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సభ ఏ ర్పాట్లను ప్రజాప్రతి నిధులు, అధికారు లతో కలిసి ఎమ్మెల్యే విజయరమణారావు పరిశీలించారు. అ నంతరం స్థానిక వైశ్య భవన్‌లో ప్రజాప్రతినిధులు, మండల, పట్ట ణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల తో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,.. గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రహ దారి కనెక్టివిటీ కల్పించేందుకు భా రీగా డబుల్ బీటీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రూ.100 కోట్లతో సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి నుంచి ఓదెల మండలంలోని గ్రామాల మీదుగా కాల్వ శ్రీరాం పూర్ మండలం పెగడపల్లి వరకు డబుల్ బీటీ రో డ్డు నిర్మించనున్నట్లు చెప్పారు. అలాగే రూ.42 కో ట్లతో సుల్తానా బాద్ నుంచి జూలపల్లి మండలం పెద్దా పూర్ వరకు బీటీ రోడ్డు విస్తరణ, నిర్మాణం, రూ.32 కోట్లతో కాల్వ శ్రీరాంపూర్ మం డలం కూ నారం--మంగపేట చౌరస్తా నుంచి ముత్తారం మం డల కేంద్రం వరకు రహదారి నిర్మాణం చేపట్టను న్నట్లు వివరించారు. గర్రెపల్లి, పూసాల, ఎలిగేడు, ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రాల్లో రోడ్ల అభివృద్ధితో పాటు సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పా టు చేయనున్నట్లు తెలిపారు. పలుమండలాల్లో బీటీ రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు కూడా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కా ర్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంత టి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, కౌన్సిలర్లు, సర్పంచులు, సింగిల్విండో చైర్మన్ లు, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, సీ నియర్ కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ పై చర్యలు తీసుకోవాలి

- ఫారెస్ట్ అధికారులపై దాడికి ప్రేరేపించిన సిర్పూర్
- సిర్పూర్ నియోజకవర్గ నాయకుడు రావి శ్రీనివాస్ డిమాండ్



**కాగజ్ నగర్ ఆగస్టు 14(నినాదం):** రైతులను చట్టవ్యతిరేక చర్యలకు ప్రేరేపిస్తున్న సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబుపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిర్పూర్ నియోజకవర్గ నాయకులు రావి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం జిల్లా ఎస్పీ కి అధికారికంగా ఫిర్యాదు అందించారు.?ఈ సందర్భంగా రావి శ్రీనివాస్ మాట్లాడుతూ, రెండు రోజుల క్రితం పెంచికల్పేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే హరీష్ బాబు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, అటవీ అధికారులపై దాడి చేయాలని ప్రోత్సహించడం అత్యంత బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. గతంలో కూడా కొండపల్లి గ్రామంలో ఇలాగే రైతులను రెచ్చగొట్టి, దాదాపు 70 మంది అమాయక రైతులు జైలు పాలయ్యేలా చేశారని గుర్తుచేశారు. రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో ఉన్న ఎమ్మెల్యే వ్యవస్థ ద్వారా రైతులకు మేలు చేయాల్సింది పోయి, కేవలం రాజకీయ లబ్ధి కోసం ప్రజలను మభ్యపెడుతూ ఇటువంటి పిచ్చి ఆలోచనలతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే కష్టాల్లో ఉన్న రైతులు ఇలాంటి ప్రేరేపణలకు లోనైతే మరింత తీవ్రమైన సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో సిర్పూర్ మండలం ఇటిక్యాలపాడు గ్రామంలో అటవీ అధికారులతో సమస్య వచ్చినప్పుడు, తాము రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి శాంతియుతంగా పరిష్కరించామని గుర్తుచేశారు. దాడికి పాల్పడిన వారే కాకుండా, దాడికి ప్రేరేపించిన వారు కూడా చట్ట ప్రకారం నేరస్తులే అవుతారని స్పష్టం చేశారు. రైతులు ఎవ్వరూ ఎమ్మెల్యే చెప్పే మాయమాటలు నమ్మి గొడవలకు వెళ్లవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొడుగుల పంపిణీ

**మంచిర్యాల, ఆగస్టు 14 (నినాదం):** మంచిర్యాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు జన్మది నాన్ని పురస్కరించుకుని ముందస్తుగా సింగపూర్‌లో చిన్నారులకు గొడుగుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాకాలంలో అంగన్‌వాడీలకు వ చ్చే చిన్నారులు ఇబ్బందులు పడకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో పంపిణీ చేశారు.











































## చుంచుపల్లి పెట్రోల్ బంక్ వద్ద రోడ్డు ప్రమాదం

**ఖమ్మం వెళ్తున్న హోండా క్రెటా కారు – టీవీఎస్ ఎక్సెల్ ఢీ**

**చుంచుపల్లి (నినాదం)** చుంచుపల్లి పెట్రోల్ బంక్ ఎదురుగా శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఖమ్మం వైపు వెళ్తున్న హోండా క్రెటా కారు, పెట్రోల్ బంక్ నుంచి రోడ్డును క్రాస్ చేస్తున్న టీవీఎస్ ఎక్సెల్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక సమాచారం. ఈ ప్రమాదంలో టీవీఎస్ ఎక్సెల్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తులు ప్రమాదానికి గురైనట్లు తెలుస్తోంది. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న చుంచుపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

## అమనగల్లు లో పోలీసుల తనిఖీలు

**ఆమనగల్లు, ఆగస్టు 14(నినాదం):** విజిబుల్ పోలిసింగ్,నగర పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో అమనగల్లు బస్టాండ్ మరియు పరిసర ప్రాంతాలలో పోలీసులు ఆకస్మిక వాహన తనిఖీలు చేపట్టారు. గురువారం సాయంత్రం నిర్వహించిన ఈ తనిఖీలలో బస్సులు, వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు అనుమానాస్పద వ్యక్తుల వివరాలను సేకరించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఈ చర్యలు తీసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 112 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు.










## గంజాయి అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు నిందితులు అరెస్ట్

**సత్తుపల్లి,ఆగస్టు 14(నినాదం )**

ఒడిశా నుంచి హైదరాబాద్ కు గంజాయి కారులో అక్రమ రవాణా జరుగుతుందనే విశ్వసనీయ సమాచారం మేరకు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ పర్యవేక్షణలో ఈగల్ టీమ్, సత్తుపల్లి పోలీస్ సిబ్బంది సత్తుపల్లిలో సంయుక్తంగా నిర్వహించిన వాహన తనిఖీలో కారులో అనుమానస్పదంగా కనిపించిన ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకోని విచారించాగా కోరాపుట్, ఒడిశా రాష్ట్రం కు చెందిన కామేష్ మారి, కారా రాజేంద్ర గా గుర్తించి వారి నుండి సుమారు మూడు లక్షల కు పైగా విలువ చేసే 6 కేజీల 360 గ్రాముల గంజాయి ని, 2 మొబైల్ ఫోన్లు,ఒక 110 కారు ను సీజ్ చేయడం జరిగిందని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీహరి తెలిపారు.దర్యాప్తులో భాగంగా నిందితులపై ఎన్డీ పిఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.




## శ్రీ మత్స్యగిరి గుట్ట ఆలయంలో టెండర్ కం బహిరంగ వేలం

**వలిగొండ, ఆగస్టు 14 (నినాదం):** మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వాయిదా పడ్డ వాహన పూజ సామాగ్రి, కొబ్బరి చిప్పలు సమకూర్చుకొనుటకు, వాహన టోల్ గెట్ నిర్వాహన టెండర్లను ఈ నెల 18 న మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాద్‌లోని దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహన అధికారి వెంకటయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలవారు సకాలంలో పాల్గొనాలని ఆయన కోరారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at RAHNUMA-E-DECCAN PRESS, H.No.12-2-837/A/3, Asifnagar, Hyderabad., Telangana-500028
Published at 6-3-439, Kisannagar, Karimnagar-505001(TS) Editor: B. Srinivas, PRGI.REGN.NO. APTEL/2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL: +91 8333068787